

3 లో..

**ఆదిశ్వర్ ఆటో రైడ్ పండగ ఆఫర్లు**


NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక



APARNA

Lead the future


3 లో..

**తెలుగు రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున విరాళం : అపర్ణ**


తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, బుధవారం 25-09-2024 సంపుటి : 15 సంచిక : 91, పేజీలు 12 వెల : 4/-


# అక్రమ నిర్మాణాలపై చర్యలు.. మంత్రి తుమ్మల



ఖమ్మం: నీలగిరి వార్త ప్రతినిధి

ఖమ్మంలో అక్రమ నిర్మాణాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యంత్రాంగం చాలా బాగా పనిచేసిందని తెలిపారు. ఇవాళ(మంగళవారం) కలెక్టరేట్‌లో మంత్రి తుమ్మల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తాగునీరు విద్యుత్ పునరుద్ధరణ సకాలంలో పూర్తి చేశారని అన్నారు.ప్రకాశ్ నగర్ బ్రిడ్జి మున్నేరు వరదల వల్ల మొత్తం 24 స్పాన్స్‌లో తొమ్మిది స్పాన్‌లు పక్కకు జరిగాయని అన్నారు. ఒక్కో స్పాన్ యథాతథ స్థితిలో బేరింగ్‌లు మార్చి పెట్టాలంటే పది రోజులు సమయం పడుతుందని చెప్పారు. బిల్డ్ కాన్ కంపెనీ వారు బ్రిడ్జి మరమ్మతు పనులు చేస్తారని అన్నారు. మూడు నెలల్లో బ్రిడ్జినీ యథాతథ స్థితికి తెస్తామని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా మున్నేరు పాత చప్టాపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. రిటైనింగ్ వాల్ రీ డిజైన్‌పై ఎక్స్‌పర్ట్ కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు.నిపుణుల నివేదిక ఆధారంగా రెటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వంద ఏళ్లకు విపత్తుల వల్ల ఇబ్బందులు లేకుండా మున్నేరు రిటైనింగ్ వాల్...డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. మున్నేరు వరద తగ్గగానే పది రోజుల్లో



ప్రకాశ్‌నగర్ వద్ద కాజ్‌వేపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారుల వల్ల రింగ్ రోడ్డు ఏర్పాటుకు మార్గం సుగమైందని చెప్పారు. జాతీయ రహదారులు రింగ్ రోడ్డు వల్ల ఖమ్మం ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఉండబోతుందని చెప్పారు. ఖమ్మం టూ సూర్యాపేట... ఖమ్మం టూ కోదాడ జాతీయ రహదారి పూర్తి అయిందని అన్నారు. ఖమ్మం టూ కురవి జాతీయ రహదారి పనులు వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతాయని వివరించారు. ఆయిల్ ఫాం పై ఇంపోర్ట్ టాక్స్ పెంచడం వల్ల పామాయిల్ రైతులకు అదనపు లాభాలు వస్తాయని చెప్పారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంచి మనస్సుతో పామాయిల్ రైతులకు మేలు చేశారని తెలిపారు. కరవు కాటకాలు విపత్తుల వల్ల ఆయిల్ ఫాంకు ఎలాంటి నష్టం రాదని చెప్పారు. తెలం గాణ రైతాంగం ఆయిల్ ఫాం సాగు బాట పట్టాలని సూచించారు. వరదల వల్ల రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ ఆలస్యమవుతుందని చెప్పారు.



## 16న కోర్టు హాజరుకండి ..

### రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు తాఖీదు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఓటుకు నోటు కేసులో నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆక్టోబర్ 16న జరిగే విచారణకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. నేడు జరిగిన విచారణకు మత్తయ్య హాజరవ్వగా..కేసులోని ఇతర నిందితులు గైర్హాజరయ్యారు. దీతో నాంపల్లి కోర్టు సీఎం రేవంత్ రెడ్డితో పాటు నిందితులుగా ఉన్న సెబాస్టియన్, ఉదయ్ సింహా, మత్తయ్య జెరూసలేం, వేం కృష్ణ కీర్తన్‌కు సమన్లు జారీ చేసింది. వచ్చే వాయిదాకు నిందితులందరూ కోర్టు రావాలని కోరింది..



## రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే.. హైడ్రా బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి : కేటీఆర్

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే హైడ్రా వల్ల రోడ్డు మీద పడ్డ పేదలు ఎవరైతే ఉన్నారో వారందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మేం కట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లలో ఇంకా 40 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచేవి ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువుల పక్కన, మురికి కాలువల పక్కన దోమలు కుట్టంగా, ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిసి కూడా దిక్కులేక బతుకుతెరువు కోసం వచ్చి ఒకరేకో రెండు రేకులో వేసుకొని పేదలు అక్కడ బతికే ప్రయత్నం చేస్తారు. కానీ కావాలని హైదరాబాద్‌ను ఆగం చేయాలని ఎవరూ చేయరు కదా..? పేదవాళ్లు తెలిసో తెలియక కట్టుకుంటారు, మానవత్వం ఉన్న గవర్నమెంట్ వారికి నచ్చజెప్పి నోటిసు ఇచ్చి తప్పు జరిగితే జరిగింది అని వారిని ఒప్పించి, మెప్పించి వేరే చోట ఇల్లు ఇస్తా అని చెప్పి వారిని తరలించాలి. కానీ నీతి రీతి లేనట్టు ప్రవర్తించొద్దని రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ చురకలంటించారు.



## బిఆరెస్ ఎమ్మెల్యేలందరూ మా టచ్‌లోనే - విహెచ్

తిరుమలలో పవిత్రమైన శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ జరిగిందన్న ప్రచారంపై సమగ్ర విచారణ కోసం సీబీఐ విచారణ జరగాలని డిమాండ్‌తో కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ దీక్షకు కూర్చున్నారు. ముందుగా ఆయన హిమయత్ నగర్ లోని టిటిడి శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు..


వార్త 2లో




## గవర్నర్‌కు సీతక్క వినతి

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మంత్రి సీతక్క మంగళవారం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది.

## ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి



ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి వర్ధిల్లిలాలని ఆయన ఆశించారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో జరిగిన సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సంయుక్తంగా కలిసి ఉండడంలోనే మానవత్వం విజయం సాధిస్తుందని, యుద్ధ రంగంలో కాదు అని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం .. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు కీలకమని, ఆధునీకరణకు సంస్కరణే ముఖ్యమైందన్నారు. ప్రస్తుతం ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.



## హైడ్రాపై ప్రభుత్వానికి సీపీఐ నేత హితవు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హైడ్రా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సీపీఐ సెక్రెటరీ కూనంనేని సాంబశివరావు పలు సూచనలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా పేరిట ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని హితవుపలికారు. గ్రేటర్ హైదరాబాద్ లాంటి సిటీలో అనేకమంది పేదలు నివాసం ఉంటున్నారని తెలిపారు. మూడు భాగాలుగా పేద వారు, మధ్య తరగతి, సంపన్నులను గుర్తించి కూల్చివేతలు చేయాలన్నారు. మంచి కోసం మొదలు పెట్టిన పని రేపటి రోజున ఇతర అంశాలకు దారి తీసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు సీపీఐ ఆధ్వర్యంలో సిటీలో అనేక చోట్ల చాలామంది పేదలు ఇళ్ళు కట్టుకున్నారని.. అలాంటి వాళ్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూసి వ్యవహరించాలన్నారు. ఖమ్మం జిల్లా మంత్రుల అత్యాశతో నాగార్జునసాగర్ కెనాల్‌కు రెండు చోట్ల గండి పడడం వాస్తవమన్నారు. "నేను మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మంతో పాటు మన జిల్లాకు కూడా నీళ్ల అందించా.

## మర్పల్లిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహాబాహీ

వికారాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మర్పల్లిలో మంగళవారం భారాస, కాంగ్రెస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. భారాస కార్యకర్తపై అక్రమ కేసు పెట్టారని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పార్టీ శ్రేణులతో కలిసి మర్పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా స్టేషన్ వద్దకు తరలివచ్చారు. ఆనంద్ డౌన్.. డౌన్, మర్పల్లి నుంచి వెళ్లిపోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా భారాస నాయకులు తెలిపారు.



## చంద్రబాబుకు కెటిఆర్ ప్రశంసలు

ఇచ్చిన మాట నిలుపుకున్నారంటూ అభినందనలు

వారంలోనే పెన్షన్ పెంచి వృద్ధులకు అసరాగా నిలిచారు

ఇక్కడ రేవంత్ మాత్రం మాట తప్పారు

రైతు బంధు, రైతు బరోసాకే కాదు సిఎం కుర్చికే భరోసా లేదు


వార్త 2లో




## హైడ్రా రేవంత్ సోదరునికి మాత్రమే మినహాయింపు ఇస్తోంది: కేటీఆర్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనేమో అంటూ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతిరెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. హైడ్రా కూల్చివేతలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్లు వెంటనే కూలుస్తున్నప్పటికీ, తిరుపతి రెడ్డికి మాత్రం మినహాయింపు లభిస్తోందని విమర్శించారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా కూల్చేశారని, అలాగే 50 ఏళ్ల కస్తూరిబాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయిందని పేర్కొన్నారు.

# బిఆరెస్ ఎమ్మెల్యేలందరూ మా టచ్ లోనే - విహెచ్

హైదరాబాద్ - నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమలలో పవిత్రమైన శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ జరిగిందన్న ప్రచారంపై సమగ్ర విచారణ కోసం సీబీఐ విచారణ జరగాలని డిమాండ్‌తో కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ దీక్షకు కూర్చున్నారు. ముందుగా ఆయన హిమయత్ నగర్ లోని టిటిడి శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు.. అనంతరం అక్కడే ఆయన దీక్ష చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో జరిగిన ఘటన కలిచి వేసిందన్నారు. భగవంతుడి దగ్గర కూడా అవినీతికి పాల్పడటం దౌర్భాగ్యమని అన్నారు. ప్రపంచంలోనే వెంకన్నలడ్డూకు పవిత్రత ఉంటుందని తెలిపారు. అలాంటి పవిత్రమైన లడ్డులో జంతువుల కొవ్వు కలపడం దారుణమన్నారు. ప్రపంచ దేశాలలో వెంకన్న భక్తులు ఉన్నారని తెలిపారు. గతంలో వైసీపీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉందన్నారు.

**సీబీఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటపడతాయి**

తిరుమలలో దేవుడిపై ఒట్టు వేస్తూ రాజకీయం చేస్తున్నారని వీహెచ్ తెలిపారు. సీబీఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. తాను చేస్తున్న దీక్షతో అయిన కేంద్ర ప్రభుత్వంలో చలనం రావాలని పేర్కొన్నారు. ఈ సమస్య తొందరగా పరిష్కరించాలి %ొ% లేకపోతే ప్రజల్లో గందరగోళం పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. సీబీఐ విచారణ త్వరగా చేసి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని వీహెచ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము ఒక్కసారి గేట్లు తెరిస్తేనే మీరు తట్టుకోలేరని, రేపటి నుంచి తమ టార్గెట్ బావబామ్మర్దులు కేటీఆర్, హరీష్ రావు అని వ్యాఖ్యలు చేశారు. గోమారంలో జరిగిన చిన్న విషయాన్ని కావాలని రాజకీయం చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీలో ఉన్నవాళ్లు ఇవ్వాలో రేపు మన పార్టీలోకి వస్తారు..వాళ్ళని ఏమి అనవద్దు వాళ్ళు కూడా మనవాళ్లే అన్నారు. 10 కోట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను కోనుగోలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది అన్నారు. కానీ గాంధీ ఒక్క రూపాయి తీసుకోకుండా బీఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కేటీఆర్ రేపటి నుంచి నీకు ఉంటుంది ఇక కాసుకో బిడ్డా అంటూ హెచ్చరించారు. కొండగట్టు లో బస్సు ప్రమా దం, మాసాయిపేట ఘోర రైలు ప్రమాదం జరిగినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారన్నారు. ప్రభుత్వం పోగానే తెలంగాణ, ఆంధ్ర అంటూ చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. సెక్రటేరియట్ ను కూల్చి బీఆర్ఎస్ వాళ్ళు నిధులు ఎత్తుకెళ్లారు అన్న ప్రచారం ఉందన్నారు. ఈ రోజు మీరు కట్టిన సెక్రటేరియట్ లో అన్ని లీకులు అవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ వాళ్ళవి క్రిమినల్ మైండ్ లు%ొ% విద్యుత్ అధికారులు కొందరు బీఆర్ఎస్ వాళ్ళకి సహకరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మీటింగ్ లకి వాళ్లే కావాలని కరెంట్ కట్ చేస్తున్నారని మండిపడ్డారు.

# చంద్రబాబుకు కెటిఆర్ ప్రశంసలు

### ఇచ్చిన మాట నిలుపుకున్నారంటూ అభినందనలు

### వారంలోనే పెన్షన్ పెంచి వృద్ధులకు అసరాగా నిలిచారు

### ఇక్కడ రేవంత్ మాత్రం మాట తప్పారు

### రైతు బంధు, రైతు బరోసాకే కాదు సిఎం కుర్చికే భరోసా లేదు

### బిఆర్ఎస్‌కు ఓటేశారనే కక్షతోనే హైదరాబాద్ లో కూల్చివేతలు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. పెన్షన్ పెంపుపై ఏపీ సీఎం మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్ చేశారు. .ఖ్యమంత్రి అయిన వారంలోనే ఏపీలో వృద్దులకు చంద్రబాబు పెన్షన్ పెంచారని అన్నారు. ఇది అభినందనీయమని అన్నారు.. తెలంగాణలో మాత్రం పెన్షన్ల పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. తెలంగాణలో చిట్టినాయుడు సోదరుల కంపెనీ నడుస్తుందన్నారు. రైతు బంధు, భరోసా కాదు..సీఎం కుర్చి కే భరోసా లేదన్నారు. హైదరాబాద్ లో బీఆర్ఎస్ అన్ని సీట్లు గెలిచినామన్నారు. అందుకే రేవంత్ రెడ్డి నగర ప్రజల పై కక్ష కట్టారన్నారు. పేదల ఇండ్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు.

# మహిళా కమిషన్ నుంచి గజ్జెల లక్ష్మికి ఉద్వాసన

### నోటీసులు ఇచ్చిన తరవాత రాజీనామా సమర్పణ

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జెల లక్ష్మికి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం ఉదయం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. ఆమెకు సోమవారమే ప్రభుత్వం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. చైర్మన్‌కు ఉద్వాసన పలకడంతో సభ్యుల పదవి కాలం పూర్తి అయినట్టే అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కాగా.. ముంబై నటి కాదాంబరి జెత్వాని కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ గతంలో గజ్జెల లక్ష్మి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇతర రాష్ట్రాల మహిళల విషయంలో తాము జోక్యం చేసుకోలేమని, ఆమె ముంబయికి చెందిన మహిళ కాబట్టి మహరాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాలంటూ వెంకటలక్ష్మి ఇచ్చిన ఉచిత సలహాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల మహిళల విషయంలో తాము సుమోటోగా కేసు తీసుకోలేమంటూ ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ చెప్పిన మాటలతో దుమారం చెలరేగింది. ఉన్నత చదువులు చదివిన కాదంబరి ముందుగా ఏపీ మహిళా కమిషన్‌ను ఎందుకు ఆశ్రయించలేదని బాధితురాలిపైనే ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి ప్రశ్నలు సంధించడంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. 'మహిళకు అన్యాయం జరిగితే మాకు సంబంధం లేదని అంటావా. ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి నువ్వు మాయని మచ్చ. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఎన్నికలకు ముందు నీకు పదవి వరించింది. వైసీపీ నాయకుల తప్పులు మీకు కనిపించడం లేదా?. ఇతర రాష్ట్ర మహిళలకు మన రాష్ట్రంలో అన్యాయం జరిగితే మహిళా కమిషన్‌కు సంబంధం లేదని అంటారా?. నీ పదవీ కాలం ఇంకో సంవత్సరం ఉంది. ఈ యేడాది పాటు వైసీపీ నాయకులు మహిళలను వేధిస్తే ఇలానే ఏదో ఒక వంక పెట్టుకుని వారిని రక్షిస్తావు. ఇలాంటి క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడం వైసీపీలో సంప్రదాయంగా మారింది.



# ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

### సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక

### క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొ నేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబో తున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.సరైన



ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్ఆర్ఎస్సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

# మహిళలకు అండగా నిలవండి

### నెలసరి సెలవులు తప్పనిసరి

### ఐక్యరాజ్యసమితో గళమెత్తిన ప్రియదర్శిని

న్యూయార్క్, నీలగిరి వార్త ప్రతినిధి

నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు.రెండోసారి ఐరాస సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే.. ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐరాస సదస్సులో తొలిసారి ఈ విషయం గురించి ప్రస్తావించానని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్నియేటివ్‌ను అమలుచేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె.. ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని కోరారు. తన పోరాటం వెనక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఇదిలాఉంటే.. స్వాతంత్య్ర దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెలా తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# ఆర్టీసీ చైర్మన్‌గా మాజీ ఎంపి కొనకళ్ల

### పలు కార్పోరేషన్ల పదవులు భర్తీ

### ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, సభ్యులను నియమించింది. ఈ నియమకాల్లో తెదేపాతో పాటు భాజపా, జనసేన నేతలకు ప్రాధాన్యం కల్పించారు. ఆర్టీసీ ఛైర్మన్‌గా తెదేపా మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను ప్రభుత్వం నియమించింది. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా లంకా దినకర్, శాప్ ఛైర్మన్‌గా రవినాయుడును ఎంపిక చేసింది. మొత్తం 99 మందితో జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేశారు. యువతకు ప్రాధాన్యం కల్పించారు. 11 మంది క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి. ఓ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌కు ఛైర్మన్ పదవి వరించింది. కార్పొరేషన్- ఛైర్మన్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. వక్ఫ్‌బోర్డు- అబ్దుల్ అజీజ్ (తెదేపా), శాప్- అనిమిని రవి నాయుడు(తెదేపా), గృహనిర్మాణ సంస్థ- బత్తుల తాతయ్యబాబు(తెదేపా),ఏపీ ట్రైకార్- బొరగం శ్రీనివాసులు (తెదేపా), ఏపీ మారిటైం బోర్డు- దామచర్ల సత్య (తెదేపా), సీడాప్- దీపక్‌రెడ్డి (తెదేపా), 20 సూత్రాల అమలు కమిటీ- లంకా దినకర్ (భాజపా),మార్క్‌ఫెడ్- కర్రోతు బంగార్రాజు (తెదేపా),సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్- మన్నె సుబ్బారెడ్డి (తెదేపా), ఏపీఐఐసీ- మంతెన రామరాజు (తెదేపా)పద్మశాలి కార్పొరేషన్- నందం అబద్దయ్య (తెదేపా), ఏపీటీడీసీ- నూకసాని బాలాజీ (తెదేపా), ఏపీఎస్ ఆర్టీసీ- కొనకళ్ల నారాయణ, వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం (తెదేపా),పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్పొరేషన్- పీలా గోవింద సత్యనారాయణ (తెదేపా),లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్- పిల్లి మాణిక్యాల రావు (తెదేపా), వినియోగ దారుల రక్షణ కౌన్సిల్- పీతల సుజాత (తెదేపా), ఎంఎస్ఎంఈ- తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన), పౌరసరఫరాల కార్పొరేషన్- తోట మెహర్ సీతారామ సుధీర్ (జనసేన), ఏపీటీపీసీ- వజ్జ బాబూరావు (తెదేపా),ఏపీ టిడ్కో- వేములపాటి అజయ్‌కుమార్ (జనసేన)లను నియమించారు.

# అమీన్‌పూర్ పరిధిలో అక్రమ కట్టడాలపై దృష్టి

### చెరువుల్లో నిర్మాణాలను కూల్చేందుకు చర్యలు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

సంగారెడ్డి శివారు అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు కుంటల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించిన హైడ్రా.. అమీన్‌పూర్ పెద్దచెరువు, శంభునికుంట, బందకొమ్ము చెరువుల్లోని అక్రమ కట్టడాలతో జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది. వాటికి సంబంధించి నోటీసులు సైతం జారీచేసినట్లు సమాచారం. అక్కడికి కూడా ఏ క్షణాన్నైనా ఎక్సకవేటర్లు ప్రత్యక్షమవు తాయని సమాచారం. అయితే.. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 993, 630 సర్వే నంబర్లలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో ఎక్కువ శాతం పేద, మధ్య తరగతి వర్గాలే ఉన్నాయి. వారంతా.. తమ గూడు చెదిరిపోతుందేమోనని కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నారు. తమను దారుణంగా వంచించిన బిల్డర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా.. పటాన్‌చెరు పరిధి కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడ గ్రామాలలో ఆదివారం ఉదయం మొదలుపెట్టిన కూల్చివేతలు ఏకధాటిగా 20 గంటలపాటు కొనసాగాయి! హైడ్రా కూల్చివేతలు పగలు, రాత్రి కొనసాగడం ఇదే తొలిసారి. కిష్టారెడ్డిపేట సర్వే నంబర్ 164 ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఐదంతస్తుల భారీ షాపింగ్ కాంప్లెక్స్‌లు మూడింటిని.. తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. అలాగే పటేల్‌గూడ సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన 24 ఇండ్లను పూర్తిస్థాయిలో ధ్వంసం చేసి, శ్లాబ్‌లను నేలమట్టం చేశారు. మరో నాలుగు ఇండ్లలో జనాలు ఉండటంతో.. ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీచేశారు. కాగా.. కిష్టారెడ్డిపేటలోని సర్వే నంబర్164లో ఇంకా అనేక అక్రమ కట్టడాలున్నాయి. వాటిపై సస్పెన్స్ కొనసాగుతోంది. అక్కడే.. ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లుగా ఆరోపణలున్న కొన్ని అపార్ట్‌మెంట్‌ల కూల్చివేతకు సైతం హైడ్రా ఏర్పాట్లు చేస్తోందని ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్‌లోని మాదాపూర్ కావూరి హిల్స్‌లో.. పార్క్ స్థలంలో నిర్మించిన అక్రమ షెడ్లను హైడ్రా సిబ్బంది సోమవారం తొలగించారు. కావూరిహిల్స్‌లోని రోడ్ నెంబర్ 36లో.. సర్వే నంబర్ 42, 43, 44, 45లో గల లే-అవుట్‌లో రెండెకరాల పార్కు స్థలం ఉంది. ఆ స్థలంలో కొన్నాళ్లుగా షెడ్డు ఏర్పాటు చేసి జిమ్ నడుపుతున్నారు. అనుమతి లేకుండా కట్టిన ఆ నిర్మాణాలపై కావూరిహిల్స్ అసోసియేషన్ ప్రతినిధులు 8 ఏళ్ల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. కూల్చివేయాలని కోర్టు ఆదేశించినా.. జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారు. కాలనీవాసులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లగా సోమవారం ఉదయం బుల్‌డోజర్‌తో కూల్చివేతలు నిర్వహించారు. అక్కడ 2000 గజాల స్థలం స్వాధీనం చేసుకుని.. పార్క్ అభివృద్ధి నిమిత్తం జీహెచ్ఎంసీకి అప్పగించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రకటించారు. కాగా.. జీహెచ్ఎంసీ నుంచి తాము అనుమతులు తీసుకొనే జిమ్ ఏర్పాటు చేసుకున్నామని, ప్రతి నెలా అ÷-దదె కూడా చెల్లిస్తున్నామని నిర్వాహకులు వాపోయారు.

# ఆర్టీసీ చైర్మన్‌గా నియమించడం ఆనందదాయకం

### బాబుకు మాజీ ఎంపి కొనకళ్ల కృతజ్ఞతలు

మచిలీపట్నం, నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తనకు సముచిత స్థానం కల్పించారని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణరావును సీఎం చంద్రబాబు నియమించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మచిలీపట్నంలో కొనకళ్ల నారాయణరావు స్పందించారు.పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని తనకు మంచి పదవి ఇచ్చారన్నారు. ఆర్టీసీ చైర్మన్ పదవి తనకు కేటాయించడం ద్వారా సీఎం చంద్రబాబు.. పార్టీలోని నేతలు, కార్యకర్తలకు ఎంత పెద్ద పీట వేస్తారో అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు... తనకు ఏ పదవి అప్పగించినా శక్తివంచన లేకుండా పని చేస్తానని కొనకళ్ల నారాయణ రావు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో కష్టించి పని చేసిన వారిని.. అలాగే ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టిక్కెట్ దక్కించుకోలేక పోయిన వారితోపాటు పొత్తుల్లో భాగంగా టిక్కెట్లు త్యాగం చేసిన వారిని దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు ఈ నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఉపాధి కల్పన - విధాన నిర్ణేతల నిర్లక్ష్యం



నియామకాలలో జరుగుతున్న స్కాములు, రిక్రూట్‌మెంట్లలో చోటు చేసుకుంటున్న పేపర్ లీకేజీలు, పోటీ పరీక్షల కోసం నడుస్తున్న కోచింగ్ సెంటర్లలో జరుగుతున్న ప్రమాదాలు మనల్ని పట్టి పీడిస్తున్న రోగాలు కావు. అవి జబ్బు లక్షణాలు. ఉపాధి కల్పన పట్ల పరిపాలనలో జరుగుతున్న అశ్రద్ధకు అవి ఆనవాళ్లు. ఇప్పటికే నిరుద్యోగం రాచపుండై కూర్చున్నది. మరింత నిర్లక్ష్యం చేస్తే అది క్యాన్సర్‌ను మించిన మహమ్మారిగా మారుతుంది. రాజస్థాన్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధికారి ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుకు సంబంధించిన రాత పరీక్ష పేపర్‌ను తన కుమారుడి కోసం లీక్ చేశాడు. జార?ండ్‌లో 583 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు 4.4 లక్షల మంది అప్లయి చేశారు. ఉద్యోగాన్ని పొందడానికి 0.1 శాతం మాత్రమే అవకాశాలన్నమాట! కేవలం 10-12 రోజులు మాత్రమే వ్యవధి గలిగిన ఈ ఉద్యోగానికి సంబంధించిన వ్యాయామ పరీక్షలో పదకొండు మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. 2018లో ఉత్తరప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఐదవ తరగతి విద్యార్హత నిబంధనతో వెలువడిన ఒక ప్యూన్ ఉద్యోగ నోటిఫికేషన్‌కి 3700 మంది పిహెచ్‌డి డిగ్రీ వున్న వాళ్లు అప్లయి చేశారు. ఇప్పుడు అక్కడి పరిస్థితి మరింత దయనీయంగా ఉన్నదని టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఒక కథనాన్ని రాసింది. ఇలా అనేక ఉద్యోగాలకు మించిన అర్హతతో అభ్యర్థులు పోటీ పడటం గతంలోనూ జరిగినప్పటికీ, అది అలాగే కొనసాగడం విచారకరం.కోవిడ్ తర్వాత ఉపాధి పని పద్ధతులలో ఏర్పడిన మార్పులు, ప్రయివేటు సెక్టార్ స్థిరమైన ఉపాధి కల్పనలకు మొహం చాటేస్తున్న పరిస్థితులలో ఇలాంటి నియామకాలన్నీ బతుకు పోరాటానికి చేసే యుద్ధాల్లా తయారయ్యాయి. గత పదిహేనేళ్ల పాటు ఎంతో ఊరించిన సాఫ్ట్‌వేర్ రంగం కారిపోయిన తేనె తుట్టెలా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పట్ల ఆసక్తి అభ్యర్థులకు పెరిగిపోయింది. సరళీకరణ విధానాల తర్వాత అవినీతి వ్యవస్థీకతమై పని జరగడానికి అందరినీ మేనేజ్ చేసినట్లే పరీక్షల్లో సఫలీకతం కావడానికి దొడ్డిదారులు వెతకడం చాలామందికి తప్పుగా అనిపించడం లేదు. అందుచేతనే పేపర్ లీకేజీలు, దొడ్డిదారి నియామకాలూ పెరిగిపోతున్నాయి. కేంద్రం ఒక సమగ్ర విధానానికి నీళ్లొదిలి లేటరల్ ఎంట్రీ పేరున నేరుగా ప్రధాన స్థాయిల్లో నియామకాలు చేపడుతున్నప్పుడు మిగతా వాళ్లు కూడా తాము చేసేది తప్పు కాదని భావిస్తారు. నైపుణ్యం గల అనుభవజ్ఞులను కేబినెట్ సెక్రెటరీ స్థాయిల్లో నియమించుకోవాలంటే దానికి పార్లమెంటు చట్టాల ద్వారా విధివిధానాలు రూపొందించుకుంటే ఆశ్రిత పక్షపాతానికి అవకాశముండదు, అది అందరికీ ఆదర్శమౌతుంది.దేశ రాజధాని న్యూఢిల్లీలో రావూస్ అకాడమీలో ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటున్న ముగ్గురు వరద నీరు కోచింగ్ సెంటర్ పార్కింగ్ సెల్లార్‌లోకి చేరడంతో అందులో మునిగిపోయి చనిపోయారు. దీని ద్వారా స్పష్టమవుతున్నది ఏమిటంటే? భారత విద్యా విధానం డిగ్రీ పట్టాల ద్వారా ఉద్యోగార్హతలను మాత్రమే ఇస్తుంది. దానికి కావలసిన నైపుణ్యాన్ని తమకు తామే అభ్యర్థులు వెతుక్కోవాలి, పెంచుకోవాలి. కోచింగ్ సెంటర్లన్నీ ఏ మాత్రం ప్రభుత్వ నియంత్రణ లేని కారణంగా పూర్తిగా లాభాపేక్షతో నడుస్తుండడంతో అక్కడ కూడా ప్రయోజనం పొందలేని వాళ్లు తమకు తామే భారమై వెనుదిరుగుతున్న పరిస్థితులున్నాయి. దేశంలోని మొత్తం ఉద్యోగార్థులలో 88 శాతం మందికి కావలసిన నైపుణ్యాలు లేవని యాజమాన్యాల సమాఖ్య బహిరంగంగా ప్రకటించింది. ఉద్యోగాన్ని పొంది ట్రైనింగుల్లోనే వెనుదిరుగుతున్న వారూ గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. కేంద్రం గత బడ్జెట్లో నైపుణ్యాభివద్ధి ప్రస్తావన చేసింది. దానికోసం పరిమిత సంఖ్యకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ ప్రయత్నం కొంత మందికి తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది. శాశ్వత పరిష్కారానికి, పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకపోయినా, ప్రయివేటు పబ్లిక్ భాగస్వామ్యంలోనైనా ఉపాధి సంసిద్ధతకు తూగే విద్యార్హతలను పెంపొందించి సంధానించే సమగ్ర మౌలిక వసతులు, యంత్రాంగం అవసరం.భారతదేశంలోని మొత్తం కార్మికులలో 65 శాతం మంది 35 ఏళ్ల వయసు లోపల ఉన్నారు. ఇందులో కేవలం రెండు శాతం మాత్రమే నైపుణ్యం గల (స్కిల్డ్) వారుంటే, ప్రతి ఇద్దరిలో ఒకరు ఏ రకమైన ఉద్యోగానికీ పనికిరారు. 2030 కల్లా 90 మిలియన్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. ఇందులో 70 శాతం మంది సహాయక కార్యక్రమాల్లో మాత్రమే నిమగమవుతారని 'మాకెన్సీ' అనే మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సంస్థ ఒక నివేదిక ఇచ్చింది. ఇవన్నీ రవాణా, గిడ్డంగుల నియంత్రణ, గిగ్ ఇండస్ట్రీ (స్విగ్గీ, జొమాటో, అర్బన్ క్లాప్, సహాయక) మొదలగు వాటిల్లోనే ఉండే అవకాశం ఉందని కూడా తెలిపింది. ఇవన్నీ స్థిరమైన ఉపాధి కిందకు రావు. ఆదాయ భద్రతకు కూడా నోచుకోవు. కార్పొరేట్ విద్యా విధానం అభ్యర్థుల భవిష్యత్తును "నా ఘర్‌కా నా ఘట్‌కా" చేసింది. మంచి చదువులతో ఉన్నత ఉద్యోగాలకు అర్హుల్ని చేయలేదు. స్వయం ఉపాధి చేసుకునే స్వతంత్రతనూ పొందనివ్వలేదు.

## ఆదిశ్వర్ ఆటో రైడ్ పండగ ఆఫర్లు



**హైదరాబాద్ :**

ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా పండగ సీజన్ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. క్యూజె మోటర్ రెట్రో మోడల్ ధరల్లో రూ.40,000 వరకు తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది. క్యూజె మోటర్ ప్రారంభ ధరను రూ.1.49 లక్షలుగా ప్రకటించింది. మోటో మోని ఎక్స్-కపె 650 మోడళ్ల ప్రారంభ ధరను రూ.5.99 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇటాలియన్ దిగ్గజం మోటో మోరి ప్రారంభ ధరను రూ.5.99 లక్షలుగా పేర్కొంది.

## లోక్‌పాల్‌కు సెబీ చీఫ్‌పై ఫిర్యాదు

**న్యూఢిల్లీ :**

సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్ అవినీతిపై లోక్‌పాల్‌కు ఫిర్యాదు అందింది. కాగా.. ఫిర్యాదు చేసిన ఇద్దరు వ్యక్తులకు లోక్‌పాల్ శుక్రవారం పలు సూచనలు చేసింది. మాధబిపై ఆర్థిక అవకతవకలకు సంబంధించి మరింత సమాచారాన్ని కోరింది. ఆమెపై ఉన్న ఆరోపణలను స్పష్టంగా తెలపాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల లోక్‌పాల్ బెంచ్ ఆదేశించింది. ఫిర్యాదు చేసిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మమువా మోయిత్రా ఒక్కరు. మొయిత్రా ఫిర్యాదు ప్రాథమిక విచారణకు ఆదేశించడానికి లోక్‌పాల్‌ను ఒప్పించలేకపోయిందని బెంచ్ పేర్కొంది.

## నథింగ్ ఉత్పత్తులపై 50 శాతం పైగా తగ్గింపు

**న్యూఢిల్లీ :**

లండన్‌కు చెందిన టెక్ బ్రాండ్ నథింగ్ రాబోయే ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో తమ ఉత్పత్తులపై భారీ తగ్గింపును అందిస్తున్నట్లు తెలిపింది. పలు సిఎంఎఫ్ ఉత్పత్తులపై 50 శాతం పైగా డిస్కౌంట్‌ను పొందవచ్చని పేర్కొంది. సెప్టెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ సేల్‌లో నథింగ్ ఫోన్లు, నెక్ బ్యాంక్, వాచ్, ఇయర్ బడ్స్‌పై, చార్జర్లపై తగ్గింను ఇస్తున్నట్లు పేర్కొంది.



# మార్కెట్లలో అధిక ఆశతో భారీ నష్టం

ప్రమాదకరంగా ఎఫ్అండ్ ఓ ట్రేడింగ్

మూడేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఆవిరి

ఒక్కొక్కరికి సగటున రూ.1.60 లక్షల దెబ్బ

యువతలో పెరిగిన ట్రేడింగ్ వ్యసనం

7.2 శాతం మందికే లాభాలు

సెబీ రిపోర్ట్‌లో వెల్లడి

**ముంబయి :**

స్టాక్ మార్కెట్లలో అధిక ఆశలతో ట్రేడింగ్ చేస్తున్న ఇన్వెస్టర్లు భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నారు. ముఖ్యంగా అధిక రిస్కు కలిగిన ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఒ) ట్రేడింగ్ అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ విభాగంలో కేవలం మూడేళ్లలోనే పెట్టుబడులు పెట్టిన వారిలో 1.13 కోట్ల మంది మొత్తంగా రూ.1.81 లక్షల కోట్లు పోగొట్టుకున్నారు. 2021-22 నుంచి 2023-24 మధ్య మూడేళ్ల కాలంలో సగటున ఇన్వెస్టర్ రూ.1.60 లక్షలు పోగొట్టుకున్నారని సెబీ సోమవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. టాప్ 15 బోకర్ల సమాచారం ఆధారంగా సెబీ ఈ రిపోర్ట్‌ను తయారు చేసింది. ఇది మొత్తం రిటైలర్లలో దాదాపు 90 శాతం. ఆ వివరాలు.."వ్యకిగత కేటగిరీ ఇన్వెస్టర్లలో మూడేళ్ల కాలంలో సగటున ఒక్కో మదుపరి రూ.1.60 లక్షల నష్టాన్ని చవిచూశారు. లాభాలు ఆర్జించిన వారి సగటు విలువ రూ.3లక్షలుగా నమోదయ్యింది. గడిచిన మూడేళ్లలో 93 శాతం రిటైల్ ట్రేడర్లు (కోటి పైగా మంది) సగటున రూ.2 లక్షల నష్టాన్ని చవి చూశారు. అత్యధికంగా నష్టాలు చవి చూసిన 3.5 శాతానికి సమానమైన 4 లక్షల మంది సగటున రూ.28 లక్షలు పోగొట్టుకోవడం గమనార్హం.గత మూడు సంవత్సరాలలో కేవలం 7.2 శాతం వ్యక్తిగత ఎఫ్అండ్ఒ ట్రేడర్స్ మాత్రమే లాభాలు ఆర్జించారు. ఈ నివేదికను జనవరి 2023లోని సెబీ రిపోర్ట్‌నకు కొనసాగింపుగా ప్రకటించింది. 2021-22లో 89శాతం వ్యక్తిగత ఈక్విటీ ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు నష్టాలను చవి చూశారు. ఆప్షన్స్ ట్రేడింగ్‌లో రోజులో 1 శాతం రాబడిని పొందడం సులభమని ఫిన్‌ఫ్లూయెన్సర్‌లు పేర్కొన్నప్పటికీ, సెబీ అధ్యయనం ప్రకారం కేవలం 1 శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రమే ఒక్క లక్ష రూపాయల పైనా లాభాలను ఆర్జించగలుగుతున్నారు.

### వ్యసనంలో 75 శాతం మంది..

వరుసగా రెండేళ్లలో డెరివేటివ్ ట్రేడింగ్‌లో నష్టపోయినప్పటికీ 75 శాతం మంది ఇంకా ట్రేడింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ల పట్ల అధిక అవగాహన, సోషల్ మీడియా వేదికల్లో ఆర్థిక ప్రభావితులు (ఇన్‌ఫ్లూయెన్సర్లు) తప్పుగా అమ్మడం వంటి వాటి మధ్య ఎఫ్అండ్ఒ మార్కెట్‌లో విలువలు విపరీతంగా పెరుగుదలను చూశాయి. దలాల్ స్ట్రీట్‌లోని రిటైల్ వ్యాపారుల సంఖ్య రెండేళ్లలో దాదాపు రెండింతలు పెరిగింది. 2021-22లో 51 లక్షల రిటైల్ ఇన్వెస్టర్లకు పెరగ్గా.. 2023-24లో 96 లక్షలకు చేరింది. నిపుణుల ప్యానెల్ సిఫార్సుల ఆధారంగా.. సెబీ గత నెలలో రిటైల్ వ్యాపారులను ఎఫ్అండ్ఒ వ్యసనం నుండి రక్షించడానికి ఏడు దశల విధానంతో ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. దీనిని వారెన్ బఫెట్ "ఆర్థిక విధ్వంసక ఆయుధాలు"గా అభివర్ణించారు.

### కోటీశ్వర్లకు సగటున రూ.17.2 లక్షల దెబ్బ

మూడేళ్లలో మొత్తం ఎఫ్అండ్ఒ ట్రేడర్లలో 99.4 శాతం మంది ఇన్వెస్టర్లు రూ.1 లక్షలోపు టర్నోవర్ కలిగిన వారే. వీళ్లు రూ.1,003 కోట్ల నష్టాలు చవి చూశారు. రూ.1 కోటి పైగా టర్నోవర్ కలిగిన వారు మొత్తంగా రూ.1,41,641 కోట్లు నష్టపోయారు. 2021-22లో ఎఫ్అండ్ఒ ట్రేడర్లు 42.2 లక్షల మంది ఉండగా.. 2023-24 నాటికి ఈ సంఖ్య 85.7 లక్షలకు చేరింది. సగటు లావాదేవీల సంఖ్య కూడా 27 శాతం పెరిగి ఏడాదికి 870కి చేరాయి. కాగా.. సగటు ట్రేడింగ్ విలువ 9 శాతం తగ్గి రూ.13,055 నుంచి రూ.11,824కు తగ్గింది. 2023-24లో 1.6 లక్షల మంది ట్రేడర్లు రూ.10 కోట్ల పైన ఎఫ్అండ్ఒల్లో ట్రేడింగ్ చేశారు. ఇందులో 93.1 శాతం మంది నష్టాలను మూటగట్టుకున్నారు. సగటు నష్టం రూ.17.2 లక్షలుగా ఉంది." అని సెబీ రిపోర్ట్ తెలిపింది.

### 43 శాతానికి పెరిగిన యువత

2022-23లో ట్రేడర్లలో 30 ఏళ్ల లోపు వారు 31శాతంగా ఉండగా.. 2023-24లో 43 శాతానికి పెరిగారు. కాగా.. 2023-24లో 93 శాతం మంది యువ ట్రేడర్లు నష్టాలను చవి చూశారు. 60 ఏళ్లు దాటిని వారిలో 79 శాతం మంది నష్టాల పాలయ్యారు. రూ.5 లక్షల లోపు ఆదాయం కలిగిన వారిలో 92.2 శాతం మంది చెడు అనుభవాన్ని ఎదుర్కొన్నారు. ఎఫ్అండ్ఒలో పురుష ట్రేడర్లు 91.9 శాతం మంది నష్టాలను చవి చూడగా.. మహిళల్లో 86.3 శాతం మంది నష్టాలను ఎదుర్కోవడం విశేషం. 2023-24లో మహిళ ట్రేడర్లు సగటున రూ.75,973 నష్టపోగా.. పురుష ట్రేడర్లు సగటున రూ.88,804 కోల్పోయారు. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ చాలా సున్నితమైందని.. దీని పట్ల రిటైల్ ఇన్వెస్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలిని పదే పదే నిపుణులు సూచిస్తున్నారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

## తెలుగు రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున విరాళం : అపర్ణ




**హైదరాబాద్ :**

విపత్తు నిర్వహణ కోసం తెలుగు రాష్ట్రాలకు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ భారీ సాయాన్ని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 కోట్లను అందించింది. ఇటీవల రెండు రాష్ట్రాలను ప్రభావితం చేసిన వినాశకరమైన వరదలకు ప్రతి స్పందనగా ఈ విరాళం అందించబడిందని ఆ సంస్థ ఎండి ఎస్ఎస్ రెడ్డి తెలిపారు.

## చట్టాల ఉల్లంఘనలో ఇ-కామర్స్ సంస్థలు

**న్యూఢిల్లీ :**

ఆన్‌లైన్ విక్రయ సంస్థలు పోటీ వాతావరణాన్ని దెబ్బతీస్తూ వినియోగదారులపై భారం మోపుతున్నాయి. సామ్‌సంగ్, షావోమి తదితర స్మార్ట్‌ఫోన్ కంపెనీలతో అమెజాన్, వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్‌లు కుమ్మక్కు అయ్యాయి. భారత చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రత్యేకంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నాయని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఆ వివరాలు.. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిర్వహించిన యాంటీట్రస్ట్ పరిశోధనలలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ స్థానిక పోటీ చట్టాలను ఉల్లంఘించాయి. ఎంపిక చేసిన విక్రేతలకు ప్రాధాన్యత ఇవ్వడం, కొన్ని ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం, ఉత్పత్తులను బాగా తగ్గించడం ద్వారా డిమాండ్ పెంచడం ద్వారా ఇతర కంపెనీలను దెబ్బతీస్తున్నాయి.సామ్‌సంగ్, షావోమి, మోటోరోలా, రియల్‌మీ, వన్‌ప్లస్‌కు చెందిన భారతీయ యూనిట్ మొబైల్ తయారీ కంపెనీలు ప్రత్యేకంగా ఫోన్‌ల ఆవిష్కరణలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు భాగస్వామ్యం అవుతున్నాయి. ఈ క్రమంలో భారత పోటీ చట్టాలను ఉల్లంఘిస్తూ మొబైల్ కంపెనీలతో కుమ్మక్కు అవుతున్నాయి. ఈ విషయమై అమెజాన్‌పై సిసిఐ 1,027 పేజీల రిపోర్ట్‌ను రూపొందించింది. ఫ్లిప్‌కార్ట్‌పై 1,699 పేజీల నివేదికను తయారు చేసింది. అదే విధంగా మోటోరోలా, వివో, లెనోవో, రియల్‌మీ కంపెనీలు కూడా ఇదే తరహా ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని సిసిఐ తన రిపోర్ట్‌లో పేర్కొంది.

# జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు

**ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణకు 100 రోజుల సమయం**

**నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నూతన డిజైన్ రూపకల్పన**

**ఖమ్మం నగర ఓఆర్ఆర్ కు అవసరమైన సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు**

**అత్యధిక జాతీయ రహదారులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి**

**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 24:**

జాతీయ రహదారులతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు, ఖమ్మం ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుంభవృష్టి వరదల కారణంగా ఖమ్మం జిల్లా తీవ్రంగా దెబ్బతిందని , జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు చేపట్టి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, విద్యుత్తు, త్రాగునీటి సరఫరా మొదలగు వసతులను వేగవంతంగా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. వరదల కారణంగా ప్రకాష్ నగర్ బ్రిడ్జి యధాస్థితి కోల్పోయి పక్కకు జరిగిందని , పిల్లర్లకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్లాబ్ పక్కకు జరిగిందని, రోడ్లు భవనాల శాఖ మంత్రితో మాట్లాడి వైజాగ్ కు చెందిన నిపుణుల కమిటీతో పరిశీలన జరిపామని, బ్రిడ్జిలో మొత్తం 24 స్పాన్ లలో 9 పక్కకు జరిగాయని, హై లెవెల్ కమిటీ సమావేశంలో ఈ పనులను సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పగించామని, దీని పునరుద్ధరణకు మరో 100 రోజుల సమయం పడుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎప్పుడు మున్నేరు నది చరిత్రలో 42 అడుగులు వరద వచ్చినా రికార్డు లేదని, దీనికి అనుగుణంగా నిపుణుల కమిటీ ఇచ్చే రిటైనింగ్ వాల్ రీ డిజైనింగ్ చేయిస్తున్నామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలోకి వచ్చిన డ్రైయిన్ నీరు మళ్లీ నదిలోకి ఎలా వెళ్లాలి అనేది సర్వే చేస్తున్నామని అన్నారు. వెయ్యి కోట్లకు పైగా నిధులతో ఖమ్మం కోదాడ 31 కిలోమీటర్ ల జాతీయ రహదారి పూర్తి చేసామని, అదే విధంగా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ఉగాది వరకు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, అమరావతి జాతీయ రహదారి, సూర్యాపేట, ఖమ్మం, రాజమండ్రి జాతీయ రోడ్ల మధ్యలో 6 కిలో మీటర్ల మిగులుతుందని, దీనిని కూడా 120 కోట్లు మంజూరు చేసి జాతీయ రహదారి అమరావతి రోడ్డుకు కలుపుతున్నామని, దీనితో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఖమ్మం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకాష్ నగర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు బ్రిడ్జిపై ఎవ్వరిని అనుమతించమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోనే 750 కోట్ల నష్టం జరిగిందని, వీటిని తాత్కాలికంగా పునరుద్ధించేందుకు 25 కోట్లు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని మంత్రి



అధికారులను ఆదేశించారు. అత్యధిక జాతీయ రహదారులు ఉన్న జిల్లాగా ఖమ్మం ఆవిర్భవిస్తుందని మంత్రి పేర్కొన్నారు. లాభదాయక పంట ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, 3 సంవత్సరాల తరువాత మంచి ఆదాయం వస్తుందని, 3 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం తరపున భారీ స్థాయిలో సబ్సిడీ లభిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో జరిగిన ఆక్రమణల తొలగింపుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు రైతు కుటుంబాల నిర్ధారణ సర్వే చేపట్టామని, దీని ప్రకారం అర్హులకు రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు షెడ్యూల్ ఇస్తామని అన్నారు. వరద నష్టం క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందలేదని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. నదీ బేసిన్ పక్కన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్బన్ లో అధికంగా ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశానని మంత్రి తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు మంత్రి సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఆర్ అండ్ బి సిఇ మోహన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేము స్వతంత్రంగా ఉండాలనుకుంటున్నాం

**ఎవరో ఒకరి పక్షంలో చేరదల్చుకోలేదు**

**శ్రీలంక నూతన అధ్యక్షుడు**

**అనుర కుమార దిసనాయకే**

**కొలంబో,**

భారత్–చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వెల్లడించారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చిచెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకోనే పరిస్థితులకు కొలంబో వీలైనంత దూరంగా ఉంటుందని తేల్చిచెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్–చైనాతో సంబంధాలను ఎన్‌పీపీ ప్రభుత్వం బ్యాలెన్స్ చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది. భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదారులం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్‌విచ్ వలే నలిగి పోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్–చైనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడంలేద. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్‌పీపీ ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తున్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నామని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడించారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ శ్రీలంక సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల అధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజనకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టిపెడతామని పేర్కొన్నారు.

# ఎర్రగొండపాలెం పంచాయతీ స్థలాల కబ్జా...






**వైకాపా రాజకీయ అండదండలతో కబ్జాల పర్వం...**

**వత్తాసు పలుకుతున్న కొందరు తెదేపా నేతలు...**

**ఐదు కోట్ల రూపాయల విలువైన స్థలాల కబ్జా...**

**నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న సిబ్బంది...**

**బ్యూరో ఇన్చార్జి : నీలగిరి వార్త**

ఎర్రగొండపాలెంలో ప్రజా సంక్షేమాన్ని గత పాలకులు గాలికొదిలేశారు. గడిచిన ఐదేళ్లు ఎర్రగొండపాలెంలో అసైన్మెంట్ భూముల కబ్జాలు,అపై కబ్జా చేసిన అసైన్మెంట్ భూములలోనే కొందరు వైకాపా నేతలు అప్పటి విద్య శాఖమంత్రి సురేష్ అండదండలతో యదేచ్ఛగా పలు ప్రైవేటు పాఠశాలలో నిర్మాణాలు,యదేచ్ఛగా అసైన్మెంట్ భూముల పై అక్రమ లే ఆవుట్ల దందాలు, పంచాయతీ అనుమతులు లేకుండానే సుమారుగా 500 భవనాలను నిర్మించుకున్నటువంటి వైకాపా నేతలు,ఆఖరికి గ్రామపంచాయతీ స్థిరాస్తులైన పంచాయతీ స్థలాలను సైతం కబ్జా చేస్తున్నప్పటికీ ఆనాటి పాలకులు గానీ,ప్రభుత్వ అధికారులు గానీ ప్రశ్నించిన పాపాన పోలేదు. నేడు తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఎర్రగొండపాలెం గ్రామపంచాయతీకి ఐదు కోట్ల రూపాయల విలువైన స్థిర స్థలాలను కబ్జాల పర్వం నుండి పంచాయతీ స్థలాలను విడిపించి,ఈ యొక్క 14 గ్రామపంచాయతీ స్థలాలను కట్టుదిట్టమైన భద్రతతో రక్షించ వలసిందిగామంగళవారం నాడు పీపుల్స్ యాక్షన్ ఫోరం రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ స్వయంగా వినతిపత్రంతో ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి కి అందిస్తూ విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే స్పందించిన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి సత్వరమే క్షేత్రస్థాయిలోకి పరిశీలన చేసి గ్రామపంచాయతీ స్థిర స్థలాలను పరిరక్షిస్తామంటూ ఆయన హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పనులలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వండి





**ప్రైవేటు కబ్జాలోని ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి**

**సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్24:**

ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 195.00 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో 200.00 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ లో రెండు కోట్ల నిధులతో 12 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో కోటి 30 లక్షలకు డ్రైయిన్, కొన్ని రోడ్ల పనులు చేపట్టామని, అవి నేడు చివరి దశకు చేరుకున్నాయని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసుకున్నామని, టెండర్ పూర్తి చేశామని, త్వరలో ఆ పనులు పూర్తవుతాయని, వాటితో పాటు కేఆర్ ఫంక్షన్ హల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. శంకుస్థాపన చేసుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో 2 నెలల కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని మంత్రి ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం తీసుకొని అర్హులైన పేదలకు పంచడం జరుగుతుందని అన్నారు. దేవాదాయ, రెవెన్యూ భూములకు సంబంధించి ఎవరు పోజిషన్ లో ఉన్నా యుద్ధప్రాతిపదికన రిటర్న్ తీసుకోవాలని మంత్రి రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశించారు. అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలని, కరుణగిరి ప్రాంతాలలో మంత్రి మోటార్ సైకిల్ పై వీధి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటామని, వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందజేస్తామని, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని అన్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లోనే సహాయక కేంద్రం, మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారికీ అందజేస్తామన్నారు. ముంపు వల్ల అపరిశుభ్రమైన ప్రదేశాలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అధికారులు మరోమారు సందర్శించి, నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, మునిసిపల్ డిఇ ధరణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం 25-09-2024


# ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ

## మార్కాపురం సబ్ కలెక్టర్ స హ దిత్ వెంకట త్రివినాగ్





పెద్ద దోర్నాల, నీలగిరి వార్త సెప్టెంబర్ 24.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాలోని ప్రభుత్వ వైద్యశాలను మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివి నాగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య వైద్యశాల సూపర్ డెంట్ నాగ మల్లేశ్వరి తో మాట్లాడి వైద్యశాలలో ఉన్నసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్రే అందరికీ ఉపయోగపడేలాచూడాలన్నారు. ఎక్రే . రూమును, చిన్నపిల్లల వార్డును, స్త్రీ, పురుషుల అవార్డులను పరిశీలించారు. ఎక్రే .వైద్యశాల ప్రాంగణంలో ఉన్నబోరు కు మరమ్మతులు చేయించి నీటిని సరఫరా చేయించాలని ఎంపీడీ ఓ. నాసర్ రెడ్డిని ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాల ప్రహరి గోడను నిర్మాణం చేపట్టేందుకు, ఆక్రమణలో ఉన్న అన్నింటిని తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ నాగ మల్లేశ్వరి, ఎంపీడీ ఓ.నాసర్ రెడ్డి, వైద్యాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 24.

ఎన్డీఏ ప్రభుత్వము వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు సెప్టెంబర్ నెల 24 తేదీ నుండి 31వ తేదీ వరకు పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం మంగళవారం జరిగింది. ఇందులో భాగంగా పెద్ద దోర్నాల మండలం వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్, మండల టిడిపి నాయకులు టి ఎన్ టి యు సి. రాష్ట్ర కార్యదర్శి బట్టు.సుధాకర్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ ఏర్వ.మల్లికార్జున్ రెడ్డి, టిడిపి ఆర్యవైశ్య సంఘం నాయకులు రావి క్రింది. సుబ్బరత్నం.,జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేతి. వెంకట మోహన్ మురళి,ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.మంజూర్,రామిశెట్టి. కృష్ణ,దొడ్డ.శేషాద్రి, చిట్యాల. గురవారెడ్డి, పొందు గుల. రామిరెడ్డి,తంగిరాల. మధుసూదన్ రెడ్డి, చంటి,మరియు కార్యకర్తలు,ప్రజలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు దోమ మరియు పురుగుల గురించి పంటను ఎలా కాపాడుకోవాలి, అనే విషయాలను గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. . పొలం పొలం పిలుస్తుంది, కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# ట్రైకార్ చైర్మన్ బొరగంకి రావడం పై హర్షం

**- మాజీ ఎంపిపి అరుణ్ కుమార్, - మాజీ జెడ్పీటీసీ రాజ బాబు**

**- నాయకులు గన్నమని సతీష్, గుడపాటి పుల్లయ్య, గూడెల్లి లక్ష్మి నారాయణ**

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

కూటమి అధిష్టానం, సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో పోలవరం నుండి టిడిపి ఇంచార్జ్ గా ఉన్న బొరగం శ్రీనివాస్ కి స్థానం కల్పించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జీలుగుమిల్లి మాజీ ఎంపిపి గుడపాటి అరుణ్, మాజీ జెడ్పీటీసీ రాజబాబు,కుమార్,నాయకులు గుడపాటి పుల్లయ్య ,గన్నమని సతీష్,గుడెల్లి లక్ష్మి నారాయణ, తెలిపారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కూటమి లో భాగంగా శాసన సభ సీటుని సైతం త్యాగం చేసి నియోజక వర్గంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బొరగం శ్రీనివాస్ కి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్గా నియమించడం సంతోషంగా ఉందన్నారు.నామినేటెడ్ పదవుల్లో పోల వరం నుండి మొదటి స్థానం కల్పించడంతో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

# రంగారెడ్డి జిల్లా టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్గా బొడ్డు బిక్షపతి గౌడ్ నియామకం



హయత్ నగర్ నీలగిరి వార్త :(సెప్టెంబరు 24):

రంగారెడ్డి జిల్లా టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ గా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ ని నియమిస్తూ. టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉతర్వులు జారీ చేశారు. మంగళవారం గాందీ భవన్లో టిపిసిసి ఆద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి ఆద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కి గౌడ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆదేశాలతో రంగారెడ్డి జిల్లా టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ గా నియమకానికి సహకరించిన మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎంపి లు, తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కి అహర్నిశలు కృష్ణ చేస్తానని, అదేవిధంగా న్యాయవాదుల సమస్యలను ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం చెంచు గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి





పెద్ద దోర్నాల నీలగిరి వార్త

శ్రీశైలం ఐటీడీఏకు రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ కేటాయించి ఆదివాసి చెంచు గిరిజనుల కుటుంబాలను ఆదుకోవాలని, గిరిజన మహిళలు,గేదెల సంఘాలు డిమాండ్ చేశాయి. కొమరం భీం ఆదివాసిగిరిజన సంక్షేమ సంఘం,అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సంఘాల గౌరవాధ్యక్షులు, వై.ఆశీర్వాదం, పెద్ద దోర్నాల మండల అధ్యక్షుడు ధ్వంసం.వెంకటేశం ఆధ్వర్యంలో బస్టాండ్ నందు నిరసన తెలియజేశారు. అనంతరము శ్రీశైలం ఐటీడీఏ పిఓ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. శ్రీశైలం ఐటీడీఏ పీ.ఓ.సురేష్ కుమార్ కు,గౌరవాధ్యక్షుడు వై. ఆశీర్వాదం,మండల అధ్యక్షుడు ధ్వంసం. వెంకటేశంలు చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని, విన్నత పత్రాన్ని అందజేశామన్నారు. స్పందించిన పిఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ చెంచు గిరిజనుల సమస్యలను,జిల్లా కలెక్టర్,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లి, త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వై. ఆశీర్వాదం,ధ్వంసం వెంకటేషంలు ఒక ప్రకటనలో తెలిపారు. వై. ఆశీర్వాదం, ధ్వంసం.వెంకటేశం లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలంలోని చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశామన్నారు. గిరిజన చెంచుగూడెంలలో మౌలిక సదుపాయాలుఏర్పాటు చేయాలని, ఎర్ర గురవచెంచు నివాసితులకు పక్క ఇల్లు నిర్మాణం చేపట్టాలని, ఆధార్ కార్డులు,కొత్త పింఛన్లు,రేషన్ కార్డులుమంజుల చేయాలని కోరామన్నారు.ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలము, పాడుబడిన పక్క భవనాలకు బదులు కొత్త పక్క భవనాలు నిర్మించాలని,అటవీ హక్కుల చట్టం కింద,పట్టాలు రానివారికి,తక్షణమే పట్టాలు ఇవ్వాలని, భూమిలేని చెంచు గిరిజనులకు భూమిని మంజూరు చేయాలని,నిరుద్యోగ చెంచు గిరిజన యువతకు ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడిగామన్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్లో గిరిజన విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించాలని, గిరిజనుల అభివృద్ధి కోసం శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ కు బడ్జెట్ కేటాయించి,అభివృద్ధి చేయాలని కోరామన్నారు.అనంతరము ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండయ్య, మంతమ్మ,నాగమ్మ,పెద్దక్క, చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా తెరువని లేబర్ ఆఫీస్...

- **ఇరవై ఐదు రోజులుగా ఆఫీసులో కనపడని స్థానిక లేబర్ ఆఫీసర్..**
- **నెలల తరబడి పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు...**
- **సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు ఆరోపణ.**







జహీరాబాద్ నీలగిరి వార్త 24:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని లేబర్ ఆఫీస్ రెండు రోజులు గా తెరవడం లేదని ఇరవై ఐదు రోజులుగా కార్యాలయానికి లేబర్ ఆఫీసర్ రావడం లేదని సీపీఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సిములు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆరోపించారు. వారు ప్రకటనలో వెల్లడించిన పూర్తి సమాచారం ప్రకారం జహీరాబాద్ ప్రాంతంలోని ప్రతి రోజు కార్మికులు వారి వారి సమస్యల మీద లేబర్ ఆఫీస్ కు తిరిగి తిరిగి పోతున్నారని, మరి కొందరు డెత్ క్లెయిములు, మ్యారేజ్ గిఫ్ట్, డెలివరీ గిఫ్ట్, లేబర్ కార్డులో కరెక్షన్స్ ల కొరకు జహీరాబాద్ నియోజక వర్గం పరిధిలోని ఐదు మండలాల నుండి కార్యాలయానికి ప్రతి రోజు కార్మికులు వస్తున్నారని కానీ అధికారి మాత్రం కార్యాలయంలో ఉండక పోవడం వలన కార్మికులు నిరాశతో వెను తిరిగి వెళ్ళి పోతున్నారని వారన్నారు. అధికారి రోజు వంద కిలో మీటర్ల దూరం నుండి అంటే హైదరాబాద్ నుండి జహీరాబాద్కు రావడం జరుగుతుంది కానీ అధికారి ఎపుడు వస్తారో ఎప్పుడు పోతారో ఎవ్వరికీ తెలియదని, కార్యాలయంలో అటెండర్ ని మేడం రాలేదా అని అడుగుతే మేడం వస్తుందని చెప్పడమే తప్ప మరొకటి లేదని వారు తెలిపారు. మేడం ట్రానఫర్ మీద హైదరాబాద్ నుండి జహీరాబాద్ కు వచ్చి సుమారు రెండు నెలలు అవుతున్న మేడం గారి పని మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విదంగా ఉందని ఆరోపించారు. మేడం వచ్చినప్పటి నుండి పెండింగులో ఉన్న కార్మికుల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కకరించలేదని, అసలు మేడం కార్యాలయానికి వస్తే కదా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించడానికి అని వారు పేర్కొన్నారు. కార్మికులు వారి బెనిఫిట్స్ కొరకై ఆన్ లైన్లో అప్లై చేసి నెలలు గడుస్తున్న ఇంత వరకు వాటిని ఎంక్వరి కూడా చేయలేదని ఆరోపించారు. అసలు జహీరాబాద్ లోని లేబర్ ఆఫీసులో అధికారి ఉన్నారా.. లేదా... లేబర్ కమీషనర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని అధికారి జహీరాబాద్ లో అసలు ఎందుకు ఉండాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించే అధికారిని మాత్రమే జహీరాబాద్కు పంపాలని లేదంటే ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియపరు స్తామని ఆయన విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు..

# ఎర్రగొండపాలెంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలు...

**ప్రయాణికులకు పొంచిఉన్న ప్రమాదం...**

**24 గంటలు దాటిన పట్టించుకోని అధికారులు...**

**సాక్షాత్తు జిల్లా విద్యుత్ శాఖ అధికారికి సమాచారం ఇచ్చిన శూన్యమే...**



బ్యూరో ఇన్చార్జి : నీలగిరి వార్త

ఒరిగిన విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు ఏ విద్యుత్ స్తంభం పడి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతు న్నారు.ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న స్తంభాలుహాకూలిపోవటానికి సిద్ధంగా ఉన్న అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావటంతో సమస్య మరింత ప్రమాద కరంగా ఉంది. వివరాల్లోకెళ్తే ఎర్రగొండ పాలెంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానానికి భక్తులు వేళ్ళు మార్గంలో నిర్మించబడినటువంటి ఆర్ అండ్ బి బంగ్లారోడ్డుకు ప్రక్కనే గడిచిన 24 గంటల క్రితం పడినటువంటి చిన్నపాటి వర్షానికే నూతనంగా చేపట్టినటువంటి నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొంది.. మార్గం గుండా వచ్చి వెళ్లే భక్తులకు..ఏ క్షణం లోనైనా విద్యుత్ స్తంభం రోడ్డుకు ఒరుగుద్దేమో అన్న ప్రాణభయంతో భక్తులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుంటూ ప్రయాణిస్తున్నప్పటికీ ఈ విషయం పై..స్థానికులు జిల్లా విద్యుత్ శాఖ అధికారికి సమాచారం అందించినప్పటికీ నేటికీ 24 గంటలు పూర్తయితున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదపు అంచుల్లో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను వెంటనే సరి చేయవలసిందిగా భక్తులు కోరుతున్నారు.

# గ్రామాలలో ఎలాంటి సమస్యలు వున్నా సత్వరమే పరిష్కరించాలి

**అమ్మ ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్**





నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

అమ్మ ఆదర్శ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్నటువంటి పనులను వెంటనే పూర్తి చేయాలనీ వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నవాబుపేట మండలంలోని పుల్ మామిడి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని అండర్ డ్రైనేజి, మిషన్ భగీరథ, నర్సరీలను పరిశీలించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా తరగతి గదులలోని కిటికీలు,ఫ్యాన్లు, లైట్స్, ఫర్నిచర్లు పాఠశాల ఆవరణలోని మౌలిక వసతులు మరుగుదొడ్లు పరిశీలించారు.ఇంకా అసంపూర్తిగా వున్న మరుగుదొడ్లు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.విద్యార్థులతో మాట్లాడుతూ అందరు ఏకరూప దుస్తువులు ధరించి పాఠశాలకు రావలి బాగ చదివిన వారికి మంచి భవిషత్ ఉంటుంది. మంచి క్రమశిక్షణ అలవార్చుకోవాలని అన్నారు.అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా తమదృష్టికి తీసుకరావాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించాలని మాతృభాష తెలుగు స్పష్టంగా చదువలేక పోతున్నారు.నెల రోజుల్లో మళ్ళీ వస్తాను పునఃరవృతం కాకుండా చూడాలి. అనర్గలంగా చదివేల చూడాలని ఉపాధ్యాయులను అదేశించారు.అందులో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అక్షయపాత్ర భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మంచి భోజనం అందేలా చూడాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రంలోని టీచర్ సమయపాలన పాటించక పోవడంతో అసంతృప్తి గురై సంబంధిత అధికారితో మాట్లాడి సమయ పాలన పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. అంగన్వాడీ కేంద్రం 2 లో ఇప్పటివరకు కరెంట్ సరఫరా లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రంలో ఎంపిడిఓ అనురాధ, ఎంపీఓ విజయ్ కుమార్,పాఠశాల చేర్మెన్ రమాదేవి, విఓఏ గాయత్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ భీం రెడ్డి, మేడిపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**లయన్స్ క్లబ్ చేయూత**



**ఖమ్మం, నీలగిరి వార్త సెప్టెంబర్ 23:**
లయన్స్ క్లబ్ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకోవడంలో తమ వంతుగా ఎంతో కృషి చేస్తుంది. మున్నేరు వరదలో సర్వం కోల్పోయిన బాధిత ప్రజలకు అండగా నిలిచింది. అందులో భాగంగానే స్థానిక జూబ్లీపుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు వంగవీటి నవీన్ అందించిన ఆర్థిక సహకారంతో దాదాపు 13 వేల రూపాయల విలువచేసే నోట్ పుస్తకాలను, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, సభ్యులు డిపిసి రావు, విశ్వేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, వంగవీటి నవీన్, సుబ్బారావు, వి వెంకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**లకారం వాకర్స్ క్లబ్ సహకారం**



**ఖమ్మం అర్బన్, నీలగిరి వార్త సెప్టెంబర్ 24:**
లకారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో లకారం చెరువు ప్రాంతంలో వరద తాకిడి గురై నష్టపోయిన వారికి మంగళవారం నాడు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. క్లబ్ మెంబర్స్ ముందుగా ఒక సర్వే నిర్వహించి ఆ సర్వే ద్వారా నష్టపోయిన కుటుంబాలను గుర్తించి కొంతమందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వారికి కూపన్లు ముందుగా పంపిణీ చేసి మంగళవారం వారికి అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి వెయ్యి రూపాయల విలువ గల నిత్యావసర సరుకులను ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ సభ్యులు డి పి సి రావు, ఖాదర్ బాబు, జనార్దన్ రావులు మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన వారికి మానవతా దృక్పథంతో వాళ్లని ఆదుకుంటున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ క్లబ్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లకారం వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పరంజ్యోతి కల్కి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ల ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని, నేటి అన్నదాన కార్యక్రమానికి 300 మంది రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అన్నదానానికి విరాళాలను అందజేసేవారు ఎర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం విజయ్ కుమార్, సేవకులు, భక్తులు పాల్గొనడం జరిగింది.

# రాజన్న ఆలయ 12 రోజుల హుండీ ఆదాయం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
1కోటి 44లక్షల 06 వేల 154 రూపాయలు) బంగారం 710 గ్రాముల వెండి 14 కిలోలు హుండీ లెక్కింపు నందు కార్య నిర్వహణా ధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బందితో పాటుగా ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో సేవా సమితి మహిళలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా "రైల్వే స్టేషన్లో మెగా శుభ్రతా డ్రైవ్"

**జహీరాబాద్ నీలగిరి వార్త 24:**
"స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం 2024 లో భాగంగా, జహీరాబాద్ రైల్వే స్టేషన్లో భారీ శుభ్రతా డ్రైవ్ నిర్వహించబడింది. సౌత్ సెంట్రల్ రైల్వే వారు, డిడియస్ కృషి విజ్ఞాన కేంద్రం (డిడియస్–కెవికె) జహీరాబాద్ వారు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రైల్వే సిబ్బంది, ప్రయాణికులు, స్థానిక పౌరులు అందరు భాగస్వామ్యం కావడంతో, స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ మాధవ కృష్ణ విశేష సహకారం అందించారు. ఆయన సారథ్యంలో రైల్వే సిబ్బంది, ప్రయాణికులు, స్థానిక ప్రజలు ఈ శుభ్రతా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. మాధవ కృష్ణ స్థానిక ప్రజలను, ప్రయాణికులను చైతన్యవంతం చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించారు. డిడియస్ – కెవికె జహీరాబాద్ నుండి శాస్త్రవేత్త డాక్టర్ సాయి ప్రియాంక పగడాల ఈ కార్యక్రమంలో పాల్గొని స్వభావ స్వచ్ఛత మరియు సంస్కార స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైల్వే సిబ్బంది మరియు ప్రయాణికులను ఉద్దేశించి, పరిశుభ్రతతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొం దించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. శుభ్రతలో నిర్లక్ష్యం వహిస్తే



కలిగే ప్రమాదాలను, దీని ఫలితంగా ఆరోగ్య సమస్యలు ఎలా తలెత్తుతాయో ప్రజలకు వివరించారు. రైల్వే స్టేషన్ పరిసరాలను డిడియస్– కెవికె బృందం శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్, శ్రీధర్ రెడ్డి, రోజమ్మ, జగన్ మోహన్ రెడ్డి, సువర్ణమ్మ, రణెమ్మ మరియు వీరితో పాటు రైల్వే సిబ్బంది ఇంకా ఇతరులు కలిసి శుభ్రం చేశారు. స్టేషన్ ప్రవేశ ద్వారం, లౌంజ్ ప్రాంతాలు, ప్లాట్ ఫాంలను పూర్తిగా శుభ్రం చేసి ప్రయాణికులకు శుభ్రత విలువను వాటి చెప్పారు. ఈ కార్యక్ర



మం ప్రయాణికులలో విస్తృత స్పందనను కలిగించింది, వారు భవిష్యత్తులో కూడా ఈ శుభ్రతా పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్న సానుకూల సంకల్పాన్ని వ్యక్తం చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ద్వారా, ప్రజల సహకారం మరియు పలు రంగాల భాగస్వామ్యం ద్వారా శుభ్రతకు సంబంధించిన సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడం లక్ష్యంగా ఉంచి, సామూహిక బాధ్యతను నిర్వర్తించాలని తెలియచేసారు.

# కంది పైర్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు



**జహీరాబాద్ నీలగిరి వార్త 24:**
జహీరాబాద్ మండలంలోని బూచనేల్లి, ఖుర్ధిపాడు గ్రామాలలో సాగు చేసిన కంది పైర్లను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు భిక్షపతి, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త విజయ్ కుమార్‌లు కలిసి పరిశీలించారు. సెప్టెంబర్ మొదటి, రెండు వారాలలో ఎడతెరిపి వర్షాల వల్ల కంది చేనులో నీరు నిల్వ ఉండటం, కావాల్సిన దాని కంటే పదను భూమిలో ఎక్కువ రోజులు ఉండటం వలన భూమిలో ఫ్యుజేరియం, ఫైటోప్తోరా శిలింద్రములు ద్వారా ఎండు తెగులు వ్యాపించడం జరిగిందని, తెగులు తీవ్రమైన దశలో గుంపులు గుంపులుగా మొక్కలు ఎండిపోవడం గమనించడం జరిగిందని పేర్కొన్నారు. దీని నివారణకు మాంకోజెబ్ 3 గ్రా లేదా మెటలాక్సిల్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి మొక్క



మొదల్లో బాగా తడిచే లాగా నాజిల్ తీసి పిచికారి చేసుకొని నివారించుకోవాలని రైతులకు సూచించారు.
భూమి ద్వారా వ్యాపించే పైన పేర్కొన్న శిలీంద్రాలు అరికట్టడానికి విత్తుకొనేటప్పుడు కిలో విత్తనానికి 10 గ్రా. ట్రైకోడెర్మ తో విత్తన శుద్ధి చేయాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే విత్తిన మొదటి నెలలోపు ట్రైకోడెర్మ ను మాగిన పశువుల ఎరువులో కలుపుకొని ఎకరాకు 2 కేజీ చొప్పున భూమిలో పదను ఉన్నపుడు పై పాటుగా వేసుకోవాల్సి ఉంటుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి, ఆత్మ బి.టి.యం చరణ్, రెట్కతులు మహేశ్వర్, గురునాథ్, గోపాల్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేదలపై కొరడా పెద్దలపై చర్యలు విత్ డ్రా నా

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు**

**నీలగిరి వార్త జిన్నారం**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోనీ విలేకరుల సమావేశంలో దళితరత్న డా, ఏర్పుల శ్రీనివాస్ పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్టాలు ప్రథమంగా వర్తించేది సామాన్య ప్రజానికానికే హైడ్రాపేరుతో చెరువులు కుంటలు రక్షించాలని చేస్తున్న ప్రయత్నం ప్రజలకోసమా? లేక సొంతపేరుకోసమా?వివిధ రాజకీయ పార్టీల్లో పనిచేస్తున్న బడా లీడర్, నేటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేస్తున్న ఎమ్మెల్యేలు ఎంపీలు పలువురు నాయకులు అక్రమంగా కుంటలు, చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి భవనాలు నిర్మించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న వీరిపై చర్యలేవి? వీరి ఆస్తులపైన అల్ట్రా కూల్చివేతలు జరగడం లేదు. పెద్దలకు ముందస్తు నోటీసులు ఇచ్చి వారి ఆస్తులు కాపాడడం కోసమా? వారికి చట్టబద్ధంగా సహాయాన్ని అందించి అక్రమార్కులను కాపాడడం కోసమా? తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది,ప్రజలకొసమైతే ఇప్పటివరకు కూలగొట్టిన ఇళ్ళకు సంబందించి ఎంతమంది అధికారులపైన కేసులు



పెట్టారు ఎంతమంది బిల్డర్లను జైలుకు పంపారు. ఇప్పటివరకు కూలగొట్టిన ఇళ్ల నుండి వసూలు చేసిన పన్నులు రిజిస్ట్రేషన్ చార్జీలు ఇంటిపర్మిషన్‌కు వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చారా? అంతిమంగా నష్టపోతుంది ఒక దళిత బహుజన మరియు సామాన్య కుటుంబాలు మాత్రమే అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హైడ్రా ద్వారా ఇల్లు కోల్పోయిన వ్యక్తులకు తక్షణమే ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వాన్ని కోరిన దళితరత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దళితరత్న కాసాల అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ప్రభుత్వం తక్షణమే అక్రమంగా విక్రయాలు జరిపి కొనుగోలు జరిపి కుంటల చెరువులలో నిర్మించిన ఎమ్మెల్యేలు ఎంపీలు బడా బాబులు రాజ్యమేలుతున్న రాజకీయ నాయకు నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిర్మాణాలకు సహకరించిన ప్రభుత్వ అధికారుల పైన కూడా వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు.

# కంటి వెలుగుకు సేవలు అందించాం

**కనికరం చూపండి**

**ఏ.ఆర్ .బిల్లులను వెంటనే ఇప్పించండి**

**గ్రీవెన్స్ డే లో ఆప్టోమెట్రిస్టుల ఆవేదన**

**ఖమ్మం, నీలగిరి వార్త సెప్టెంబర్ 23:**
గత ప్రభుత్వ హాయంలో నిర్వహించిన కంటి వెలుగు 2 పథకంకు తాము ఎంతో శ్రమకు వచ్చి తమ పరికరాలతో సేవలు అందించామని వాటికి సంబంధించిన బిల్లులను ఇంతవరకు తమకు అందజేయలేదని ఇప్పటికైనా ఏఆర్ బిల్లులను తక్షణమే అందించాలని పలువురుఆప్టోమెట్రిస్టులు జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన గ్రీవెన్స్ డే నందు వారు డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి తమ గోడును విన్నవిం చారు. ఈ సందర్భంగా అప్టో మెట్రిస్టులు మాట్లాడుతూ అప్పటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగులో 12 మంది ఆప్టో మెట్రిస్టులు తమ ఏఆర్ మిషన్లను అద్దెకు ఇచ్చామని కానీ వాటి అద్దె బిల్లులు ఇంతవరకు చెల్లించకుండా తమకు అన్యాయం



చేశారని అన్నారు. కంటి వెలుగు ఐదు నెలలకు గాను ఒక్కొకరికి 1,25,000 డబ్బులు రావాల్సి ఉందని కానీ ఇంత వరకు తమకు చెల్లించలేదని అన్నారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు తమకు బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా తమకు ఆ బిల్లులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్టొమెట్రిస్టులు కొట్టి రవీందర్ , సాతునూరి నాగేశ్వరరావు, సూతకాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాంబే క్లాత్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన హాస్యనటుడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం నాడు ఆస్య నటుడు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం సందడి చేశారు. జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన బాంబే క్లాత్ షాపింగ్ మాల్ ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. బాంబే క్లాత్ షాపింగ్ మాల్‌లో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మానందంతో కలిసి షాపింగ్ మాల్‌లో తిలకించారు. అనంతరం బ్రహ్మానందం మాట్లాడుతూ బాంబే క్లాత్ షాపింగ్ మాల్ ప్రారంభం కి రావడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందించాలని షాప్ యజమానులను కోరారు. షాప్ యజమానులు నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అందులో భాగంగానే బ్లడ్ బ్యాంక్ స్థాపించి నిరుపేద రోగులకు ఉచితంగా రక్తదానం అందిస్తున్నారని వారిని కొనియాడారు. వ్యాపారంతో పాటు తమకు తోచినంత నిరుపేదలకు సాయం



చేస్తున్న షాప్ యజమానులు లాల్ సెట్ రాజకుమార్ సెట్ లను బ్రహ్మానందం అభినందించారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నారు బ్రహ్మానందం తో సెల్ఫీ ఫోటోలు దిగేందుకు జనాలు ముందుకు వచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పార్టీ సీనియర్ నాయకుడు పాత శివ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# పోషక ఆహారం తల్లి బిడ్డలకు క్షేమం

**ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ**

**పోషక ఆహార పదార్థాలపై అవగాహన**

**ఘనంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు**

**పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసాలు**





**తిరుమలయపాలెం/సెప్టెంబర్ 24 నీలగిరి వార్త:**
గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసీడీపీవో ఉదయశ్రీ సూచించారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో కాకరవాయి, సుబ్లేడ్ సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాలను నిర్వహించి పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. సామూహిక సీమంతాలు,పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు పోషక విలువ లు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. పాలు, గుడ్డు ఆకు కూరలు, పప్పు దినుసులు వంటి ఆహార పదార్థాలను తీసుకుంటే తల్లిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్లేడ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర, మాధవి,సుబ్లేడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు మంజుల,సుహాసిని,సరిక,గాయత్రి,పుష్ప, సునీత, కాకరవాయి,సుబ్లేడు,సెక్టార్ల అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్స్, గ్రామస్తులు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయాలని, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు



**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (24 సెప్టెంబర్)**
ఈ సందర్భంగా వివిధ పార్టీ , ప్రజాసంఘాల నాయకులు వామపక్ష నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధవి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానపరిచిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు ను అరెస్ట్ చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, భారత ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి చిన్ని ప్రసాదు , గ్లోబల్ రిపబ్లిక్ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగేంద్ర, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షులు చార్లెస్, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండెపోగుల రంగన్న అలియాస్ నేపాల్ మాదిగ , ఎమ్మిగనూరు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకులు ప్రసన్న , ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి అనీఫ్‌లు డిమాండ్ చేశారు .ముందుగా రఘురామరాజు కృష్ణం రాజు దిష్టి బొమ్మ, చిత్రపటంతో వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా, సోమప్ప సర్కిల్ కూడలి నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి లిఅంబేద్కర్ గారికి విగ్రహానికి పాలాభిషేకం పూలమాలవేసి నినాదించారు. అనంతరం, అక్కడి నుండి సోమప్ప సర్కిల్ మీదుగా భారీ ర్యాలీతో బయలుదేరి సోమప్ప సర్కిల్ కూడలి నందు రఘురాం కృష్ణం రాజు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు గ్లోబల్ రిపబ్లిక్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, నరసప్ప , మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి ఏర్పాటుచేసిన రాజ్యాంగం ద్వారా చట్టసభల్లో అడుగుపెట్టిన, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు, ఎవరి ద్వారా అయితే చట్టసభలలో అడుగుపెట్టాడో అలాంటి మహనీయుడు యొక్క చిత్రపటాన్ని చింపి , ఆయన యొక్క బ్యానర్ను తొలగించి అవమానపరచడం చాలా శోచించదగ్గవిషయం. ఎమ్మెల్యేని వెంటనే తెలుగుదేశం పార్టీ నుండి అలాగే శాసనసభ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి రిమాండ్ తరలించాలని వివిధ పార్టీ లు ,దళిత ప్రజా సంఘాల ,వారు డిమాండ్ చేశారు . తదానంతరం స్థానిక ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ లో తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ఎమ్మిగనూరు మాల మహానాడు సీనియర్ జేఏసీ నాయకులు కేయం హుస్సేనప్ప ఓబులేసు, ప్రసాద్ మరకట మహానంది విజయ్ ఎల్లప్ప రాగూర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

**డ్రైనేజీ సమస్యను పరిశీలించిన వాటర్ వర్క్స్, మున్సిపల్ అధికారులు**



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మైనంపల్లి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించాలని అధికారులను కోరారు. మంగళవారం వాటర్ వర్క్స్ అధికారులు, మున్సిపల్ అధికారులు, స్థానిక కాలనీవాసుల తో కలిసి వాళ్ళ సమస్యలపై పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యను త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం రాజు, ఏఈ కృష్ణ ప్రసాద్, మున్సిపల్ ఏఈ సృజన, స్టానిక కాలనీ వాసులు మధుసూదన్, మనోజ్, నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కే చెన్నారెడ్డి, కుట్టి శ్రీను, యాది, ఎన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు కృతజ్ఞతలు

**బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయ కులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బి ఆర్ ఎస్ అభిమానులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసారు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డా కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఇలాంటి ఇబ్బందులు ఎదురైన నేను...పార్టీ అండగా ఉంటుంది అని బి ఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ తెలిపారు అని రవీందర్ యాదవ్ అన్నారు.

## జాతీయ సేవా పథకం ఆవిర్భావానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గవర్నర్





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆవిర్భావ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమం స్టేట్ సెంట్రల్ లైబ్రరీ అఫ్జల్ గంజ్ లో జరిగింది. ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జె.న్.టి.యు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా -శోభా రాణి, 1000 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు , ప్రోగ్రాం ఆఫీసర్స్ లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముకుందంని పరామర్శించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

మేదరి సంఘము బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొంటూ ముకుందం ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వల్ల అనారోగ్య పాలై కాంటినెంటల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీసీ నాయకులు కొంటూ ముకుందం ని పరామర్శించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంటూ ముకుందం అన్న తొందరగా కోలుకోవాలని భగవంతుని వేడుకంటూ వారు నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషానందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు మరి ఎంతోమంది బీద బడుగు బలహీన వర్గాలకు బీసీల పట్ల పోరాటం చేస్తున్నటువంటి కొంటూ ముకుందామన్న ఇంకా మున్ముందు బీసీ ఉద్యమానికి సారధ్యం వహించాలని కోరుతున్నాము. బీసీల్లో కులగణన వచ్చే దాకా పోరాటం ఆగదని వ్యక్తం చేశారు. కొంటూ ముకుంద మన తొందరగా ఆరోగ్యం కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ నాయకులు పట్లూరి కృష్ణమోహన్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ కొంటూ సుమన్ బీసీ యువ నాయకులు బీసీ సంఘాల్లో ఆసుపత్రికి వెళ్లి కొంటూ ముకుందం ని పరామర్శించారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందజలో ఉండాలి

**- బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామా రంగారెడ్డి**

**- ప్రతి నాయకుడు, కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యభూమిక పోషించాలి...**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

మసీదుబండ, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల్దా అశోక్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, రవింద్ర రావు, కో కన్వీనర్ మణిభూషణ్ సీనియర్ నాయకులు వసంత్ కుమార్, మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, పాతూరి కరుణ గారు మరియు ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మ దినోత్సవ వేడుకలు అన్ని బూత్ లలో ఘనంగా నిర్వహించాలని కోరారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు ప్రతి ఇంటికి వెళ్లి కనీసం 100 మంది సభ్యులను నమోదు చేయాలని సూచించారు, ప్రతి నాయకులు , కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించి దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు,డివిజన్ల వారీగా నియమించిన ఇంచార్జులు ఇంచార్జులను , సహ ఇంచార్జులను, డివిజన్ కమిటీలు బూత్ స్థాయి నాయకులకు అండగా ఉంటారని తెలిపారు,క్రియాశీల నాయకులు కావాలనే ప్రతి ఒక్కరూ 2000 నుండి 10000 మంది సభ్యులను నమోదు చేయాలన్నారు, టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు ,సీనియర్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## చిన్నారిపై పీఈటీ లైంగికదాడి...పోక్సో కేసు నమోదు









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని జీవదాన్ పాఠశాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాఠశాలలో చదువుతున్న ఆరేళ్ల చిన్నారిపై అదే పాఠశాలకు చెందిన పీఈటీ నాగరాజు లైంగికదాడి చేశాడు. పాఠశాలలో సోమవారం జరిగిన ఈ ఘటనతో పట్టణ పోలీసులు పీఈటీపై పోక్సో కేసు నమోదు చేశారు. అయితే విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల యాజమాన్యంతో గొడవకు దిగారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాళ్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం ఆ నోటా ఈ నోటా వ్యాపించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకున్నారు. దాంతో గొడవ పెద్దదిగా మారింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ, కౌన్సిలర్లు పాఠశాలకు చేరుకుని మద్దతుగా నిలిచారు. ఆందోళనలో పాల్గొని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు తరగతి గదుల్లో ఉన్న పిల్లలను బయటకు పంపడానికి ప్రయత్నించగా విద్యార్థులు భయంతో వణికిపోయారు. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి సముదాయించినా వినకపోవడంతో కాసేపటికి డీఎస్పీ నాగేశ్వర్ రావు అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మధ్యాహ్నం భోజన సమయం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు లంచ్ బాక్సులు తీసుకుని పాఠశాలకు రావడంతో వారిలో ఆందోళన మొదలైంది. పాఠశాలలో జరిగిన ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. విద్యార్థి సంఘాల ఆందోళనలో తల్లిదండ్రులు కూడా పాల్గొనడంతో పాఠశాలలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పరిస్థితి చేయిదాటకుండా ఉండేందుకు పోలీసులు పాఠశాలకు చేరుకున్నారు. అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పాఠశాలకు చేరుకుని పరిస్థితి సమీక్షించారు. పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ ఫోర్స్ పాఠశాలకు చేరుకుంది. పాఠశాలలో ఉద్రిక్తత నేపథ్యంలో విద్యార్థులను బయటకు పంపించారు. దాంతో వారు కూడా ఆందోళనలో భాగస్వామ్యం అయ్యారు. వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ రూంలోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. జీవదాన్ పాఠశాలలో ఆందోళనకారులను పోలీసులు ఎంత సముదాయించినా వినిపించుకోలేదు. దాంతో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు విసరడంతో కామారెడ్డి పట్టణ సీఐ తలకు గాయమైంది. సీఐతో పాటు పట్టణ ఎస్సై రాజారాం, లింగంపేట ఎస్సై, పలువురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. దాంతో పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. పరిస్థితిని పోలీసులు అదుపులోకి తెచ్చారు. గాయాలైన పోలీసు సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. పోలీసుల లాఠీ ఛార్జిని నిరసిస్తూ కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు మళ్లీ పాఠశాలలో ఆం దోళనకు దిగారు. ఆందోళన నేపథ్యంలో పాఠశాలకు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్పీ సింధు శర్మ చేరుకుని పోలీసులతో మాట్లాడారు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో చర్చలు జరిపారు. అత్యాచారయత్నానికి పాల్పడ్డ పీఈటీపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హత లేకున్నా టీచర్లుగా కొనసాగుతున్న వారిని తొలగించాలని, పాఠశాలలో కో ఎడ్యుకేషన్ కాకుండా వేర్వేరు తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అత్యాచారయత్నానికి పాల్పడిన వారికి శిక్ష పడేలా చూస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఇప్పటికే అతన్ని అరెస్ట్ చేయడంతో పాటు రిమాండ్‌కు తరలించామని తెలిపారు. విద్యాసంస్థల్లో సమస్యలపై వందల ఫిర్యాదులు చేసినా డీఈఓ, ఎంఈఓ పట్టించుకోవడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఉదయం నుంచి ఇంత ఆందోళన జరుగుతున్నా డీఈఓ, ఎంఈఓ ఇటువైపు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం, ఇతర ఫిర్యాదులపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. దాంతో తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన విరమించారు.



## కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను కలిసిన బండి రమేష్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మూసాపేటలోని ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతోపాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను జనరల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు మున్సిపల్ పరిధిలో గతంలో అనుమతులు పొంది కొనసాగుతున్న పనుల తోపాటు కొత్తగా చేయాల్సిన పనులపైనా వాటి కోసం నిధుల విడుదల పైనా ఇరువురు చర్చించారు. కొనసాగుతున్న పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందులో బాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ భేటీపై రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి వైస్ చైర్మన్ లక్ష్మయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## యువత కోసం మేము సైతం

**విద్యార్థుల చైతన్యం కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమం**

**కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్, అక్షర దివిటి, ప్రతినిధి**





షాద్ నగర్ నీలగిరి వార్త

రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో విద్యార్థుల కోసం నిర్వహించిన యువత కోసం మేము సైతం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం విద్యార్థుల భవిష్యత్తుకై శిక్షణ నైపుణ్య కార్యక్రమాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శిక్షకుడు సేవక్ కుమార్ మరియు నిర్వాహకులు పెంటన్న, కె కె కృష్ణ, దర్శన్ ని అభినందించారు. పెద విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్టుగా సామెత ఏదైతే ఉన్నదో బాల్య దశ బంగారు దశ ఈ దశలో మంచి అలవాట్లు నేర్చుకుంటే వారు చైతన్య వంతులుగా తీర్చిదిద్దితే సమాజంలో ఒక మంచి యువతగా తయారవుతారు. ఇలాంటి నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేయడం వలన వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అక్రమ్,అందెమోహన్ మరియు యువకులు శ్రీను, రాజు, అశోక్, ఆకాష్, బుగ్గారెడ్డి హాస్పిటల్ ఉద్యోగస్తులు,అని పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు బర్రెలు మృతి

**ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీరు పెట్టుకున్న బాధితుడు మునుగాల రవికుమార్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తన కుటుంబానికి బర్రెలే జీవనాధారం అని వాటి పాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని రైతు కన్నీరు పెట్టుకున్నాడు. విద్యుత్ షాక్‌తో రెండు బర్లు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం చించల్ పేట్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు మునగాల రవికుమార్ తెలిపిన వివరాలిలా వున్నాయి. రెండు బర్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయని తెలిపారు. తన కుటుంబానికి బర్రెలు మాత్రమే జీవనాధారమని ప్రతిరోజు ఆ బర్రెలు ఇచ్చిన పాలను అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నానని రైతు కన్నీరు పెట్టుకున్నాడు. లక్ష 80 వేల విలువగల బర్రెలు చనిపోవడంతో తన కుటుంబం రోడ్డుపాలయిందని బాధితుడు వాపోయాడు. విద్యుత్ శాఖ అధికారులు,నాయకులు స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాడు.

# తెలంగాణ గురుకుల గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

### ఎస్టీ గిరిజన విద్యార్థినులకు




దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ గురుకుల గిరిజన సంక్షేమ డిగ్రీ మహిళా కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్. దేవరకొండ లోని స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు ఎస్టీ మహిళా విద్యార్థులకు మాత్రమే అవకాశం ఈనెల 25/09/2024 నుండి 27/09/2024 వరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగు చున్నవి. ఆసక్తి కల ఎస్టీ విద్యార్థినిలు ఈ స్పాట్ కౌన్సిలింగ్ కి హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శ్వేత తెలియజేశారు.స్పాట్ కౌన్సిలింగ్ కి హాజరయ్యే విద్యార్థినిలు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ (బోనో ఫైడ్ 10 ఫోటోలు ఆధార్ కార్డు) రెండు జిరాక్స్ కాపీలు తీసుకొని రాగలరు. అదనపు వివరాల కోసం 9908330585, 6300144583 నంబర్లకు సంప్రదించగలరు.

# హైదరాబాద్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మికుల ధర్నా జయప్రదం

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



నీలగిరి వార్త, హుజూర్ నగర్:

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జాయిన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దంటూ జరిగిన ధర్నాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు,ధన్యవాదాలు తెలిపారు టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి. హైదరాబాద్ ధర్నాకి వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం కార్మికులతో శీతల రోషపతి మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న రోజులలో మరెన్నో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని,ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు.ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికుల చెమట చుక్కలతో ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టి,బోర్డు నిధులను కాజేయాలని ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు చూస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వెల్ఫేర్ కోర్టులో అన్ని ప్రజాసంఘాల ప్రతినిధులతో అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని,కార్మికులకు ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కడియం మల్లేశ్వరరావు,ఆదం, అశోక్,గిరి ప్రసాదు,వెంకట్ నర్స్,సైదులు, నాగరాజు,బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 8000 కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ , ఇంజనీరింగ్, బీఈడీ, ఎంబీఏ , బీఫార్మసీ వివిధ టెక్నికల్ రంగాలకు సంబంధించిన విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను మనోవేదన గురి చేస్తూ మీ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ రాలేదు కావున మీ కళాశాల ఫీజు మొత్తం కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పి కరాకండిగా చెప్పి దౌర్జన్యాన్ని ప్రదర్శిస్తున్నారని,ఇదేమిటి అని విద్యార్థులు అడగగా దాష్టకంగా చూపిస్తున్నారన్నారు. బోధన ఫీజులు ఉపకార వేతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 8000 కోట్లకు చేరుకున్నాయి దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది అని అన్నారు. ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు టోకెన్లను అక్కడే ఉన్నాయి అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం 270 రోజులు పాలనలో విద్యా రంగానికి ఓరిగిందేమి లేదని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు అనంతరం వివిధ కళా శాలల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనమల సాయి, డివిజన్ సమితి సభ్యులు పల్లె కిరణ్,జల్లెల్ల అనిల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సిమర్ల వంశీ,పల్లె దినేష్,జక్కుల హరీష్, ముడిగా శంకర్, ఎన్ స్టాలిన్, షేక్ లతీఫ్, ప్రశాంత్,డి గిరిజ, బి స్వాతి, ఎన్ అశ్విని,స్పందన,.నవ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత

**జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైన**
**మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థి**
**గురుకుల కళాశాల ( పాఠశాల ) విద్యార్థి**
**జాతీయస్థాయి పోటీలకు ఎంపిక**
**నమిండ్ల అనిక్‌ను అభినందించిన ప్రిన్సిపాల్**



దేవరకొండ నీలగిరి వార్త

క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు పొం దేటువంటి అవకాశం ఉంటుందని ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడారంగం వైపు దృష్టి సారించాలని స్టేషన్ఘన్పూర్ మహాత్మ జ్యోతిరావు బాబు పులే బీసీ రెసిడెన్షియల్ గురు కుల కళాశాల (పాఠశాల) ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు. ఈనెల 14,15,16 తేదీలలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా బేస్బాల్ అసోసియేషన్ ద్వారా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి అక్టోబర్ రెండున పంజాబ్లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు స్టేషన్ ఘన్పూర్ మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల సిఇసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి నమిండ్ల అనిక్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిక్ ఎంపిక తమ విద్యాసంస్థకు రాష్ట్రానికి గర్వకారణంగా భావిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి లోనూ విజయాన్ని సాధించి తమ విద్యాసంస్థకు తమ తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని అభిలాషించారు. అదే విధంగా అనిక్ ఎంపికలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజు ఫిజికల్ డైరెక్టర్ రాజు కృషిని అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఏటీపీ రుక్సానా డిడబ్ల్యు ఆర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాపై కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన కౌన్సిలర్‌లు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:

దసరా మరియు బతుకమ్మ పండుగ ల నిర్వహణ కోసం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డులలో ప్రతి వార్డుకు 50 వేల రూపాయలు కేటాయించాలని కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ శ్రీనివాస్ లకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ చేసిన విజ్ఞప్తి కి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ స్పందిస్తూ దసరా, బతుకమ్మ పండుగల నిర్వహణ కోసం ప్రతి వార్డుకు 50 వేల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందని, మున్సిపాలిటీ సరఫరా చేసే నీళ్లు ప్రజలకు సరిపోవడం లేదని మంగళ వారం నాడు జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు వురు కౌన్సిలర్‌లు ప్రశ్నించారు. ఇమాంపేట నుండి నీటి సరఫరా తగ్గిపోయిందని, పలువురు కౌన్సిలర్ లు ప్రశ్నిం చారు. పట్టణంలో విష జ్వరాలతో పలు వార్డులలో ప్రజలు భాధలు పడుతున్నారని, సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు చికిత్స అందే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు ఆసుపత్రులలో అధిక ధరలు వసూలు చేయడంతో పేదలకు భారంగా మారిందని అన్నారు. పారిశుధ్య పనులు కొన్ని వార్డులలో సక్రమంగా జరగడం లేదని, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం లేదని పలువురు కౌన్సిలర్ లు తెలియజేశారు. 35 వ వార్డులో నీటి సమస్య ఎక్కువగా వుందని, వార్డులో పేదలు ఎక్కువగా వున్నారని, నీళ్లు కొని తాగలేని పరిస్థితి లో ప్రజలు వున్నారు కాబట్టి మంచినీటి సరఫరా ప్రతిరోజు చేయాలని వార్డు కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ అన్నారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ లో డీజిల్ కుంభకోణం జరిగిందని ప్రతికలలో వచ్చిన వార్తపై కౌన్సిల్ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ప్రశ్నించారు... వీధి కుక్కల సమస్య తీవ్రంగా వుందని, కుక్కలు చిన్న పిల్లలు, వృద్దులను కరుస్తున్నాయని కుక్కల సమస్య త్వరగా పరిష్కరించాలని అనేక మంది కౌన్సిలర్ లు సమావేశంలో ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పుట్టా కిషోర్, మున్సిపల్ ఇ. ఇ. కిరణ్ , డీఇ సత్యా రావు, కౌన్సిలర్ లు పల్స మహాలక్ష్మి , షఫీ ఉల్లా ,రాపర్తి శ్రీను , భైరు శైలేందర్ ,, కార్తీక్ రెడ్డి , బచ్చల కురి శ్రీను, తహెర్ పాషార, జహీర్ ,అంగిరేకుల రాజశ్రీ , జ్యోతి శ్రీవిద్య , గండూరీ పావని ,మాలోతు కమల, సలిగంటి సరిత ఇతర కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ జీవన ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి తగ్గించుకోవచ్చు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:

సేంద్రీయ జీవన ఎరువులు వాడడం వలన రైతులు పెట్టుబడి తగ్గించుకోవచ్చని, అలాగే ఉత్పత్తులు పెంచుకోవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ సూచించారు. వినూత్న ఆగ్రోటెక్ కంపెనీ వారు మోతే మండలం సిరికొండ రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు పంటల సాగులో రసాయన ఎరువులు అధికంగా వాడటం వలన ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని భూమిలో పంట దిగుబడులు తగ్గిపోతున్నాయని తెలిపారు. మానవాళికి, జంతువులకు ముప్పును కలిగిస్తుందని పర్యావరణ కాలుష్యం పెంచుతున్నాయని ఆయన అన్నారు. వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్పి వారు రైతులకు జీవన ఎరువులు యోధ సేంద్రియ, యోధ సి ఎం ఎస్ జీవన ఎరువులు.గోల్డ్ రైతు మిత్ర, యువరాజ్, డైన మెట్ఈ యొక్క సేంద్రియ ఎరువులు వాడటం వలన వ్యాధి నిరోధక శక్తి రైతులకు తెలిపారు. ఆగ్రోటెక్ ఎల్.ఎల్. సంస్థ గత రెండు సం వత్సరాలుగా సేంద్రియ జీవన ఎరువు లను అందిస్తు న్నామని వీటిపై రైతులకు పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రిటెక్ ఎల్.ఎల్. పి ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కొమరం శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో హెల్త్ అవగాహన సదస్సు

**ఉమెన్ హెల్త్ అండ్ ఐజిన్ పై అవగాహన సదస్సు**
**వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన**
**విద్యార్థినీలకు ఎంతో ఉపయోగకరం**
**ప్రతి విద్యార్థినిపై హెల్త్ జాగ్రత్తలు**
**తెలియజేసిన పాఠశాల**
**ఉపయోగకరంగా ఉందన్న తల్లిదండ్రులు**
**ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో**
**నిర్వహించాలని కోరిన తల్లిదండ్రులు**
**సైకాలజిస్ట్‌తో అవగాహన**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బచ్ పన్ ఆక్స్ ఫర్డ్ హై స్కూల్లో ఉమెన్ హెల్త్ అండ్ ఐజిన్ పై అవగాహన సదస్సు మంగళవారం స్థానిక డాక్టర్ జబీన్ ఫాతిమా ఫిజియోథెరపీ సైకాలజిస్ట్ ఆల్ఫా ఫిజియోథెరపీ క్లినిక్ దేవరకొండ అమ్మాయిలకు 12 నుంచి 15 సంవత్సరాల వయసులో కలిగే శారీరక మానసిక సమస్యలను దానికి గల కారణాలను వివరిస్తూ వాటికి తగిన పరిష్కారం మార్గాలను అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థినీలు అందరికీ తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెడ్ అనే పదానికి ఉపయోగించే .హెచ్. అంటే హైజిన్ అండ్ హెల్దీ .ఈ. అంటే ఎక్ససైజ్ .ఏ .అంటే అరేంజ్మెంట్ .డి. అంటే డిస్పోస్ జనరల్ అవగాహన సేఫ్ అండ్ సేఫ్ టచ్ గురించి పూర్తిగా వివరించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపాల్ నిచ్చల,డాక్టర్ జబీన్ ఫాతిమా , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల బహిరంగ సభ

**చలో పటాన్చెరువు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల**
**బహిరంగ సభ రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసం**
**ప్రజాపాలనపై నమ్మకం రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న**
**సమస్యలు పరిష్కారం కోసం బహిరంగ సభ**



మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 25

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం నుండి హైదరాబాదుకు బయలుదేరిన రేషన్ డీలర్లు మండల కేంద్రం మద్దిరాల నుండి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల బహిరంగ సభకు మంగళవారం మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు తాళ్ల పెళ్లి మల్లేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పటాన్చెరువులో జరిగే రేషన్ డీలర్ల బహిరంగ సభకు బయలుదేరారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాళ్ల పెళ్లి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం రేషన్ డీలర్లకు గౌరవ వేతనంతో పాటు హెల్త్ కార్డులు పెండింగ్ బిల్లులు మరియు రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరి ష్కారం కోసం హైదరాబాద్ పటాన్చెరువు లో జరిగే బహిరంగ సభకు బయలుదేరి వెళుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దుగ్యాల వెంకటేశ్వరరావు తీగల వెంకన్న గూడ వెంకట్ రెడ్డి బాణాల ఇందిర వెలుగు అంజయ్య ముక్కాల విక్రమ్ చంద్రశేఖర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యా సంస్థల యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### పిడిఎస్‌యు నాయకులు




నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

పాఠాలు చెప్పాల్సిన ప్రిన్సిపాల్ నిత్యం విద్యార్థులను బూతులు తిడుతుంటాడని ఆరోపిస్తూ తల్లిదండ్రులతో పాటు పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం నాయకులు ఆరోపిస్తూ నారాయణ పాఠశాల ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులకు గురవుతున్నారని వాపో యారు. విద్యార్థులను చైతన్యవంతం చేయడంలో ముందుండాలి గాని తన నోటికి వచ్చినట్టు ప్రిన్సిపాల్ బూతులు, దుర్భాషలాడటం తగదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అందుకు విద్యా శాఖ ఉన్న తాధికారులు పాఠశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన పై జిల్లా విద్యాశాఖ అధి కారి తక్షణమే స్పందించి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ , విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన జిల్లా దివ్యంగా సమితి సభ్యులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను జిల్లా దివ్యాంగ సమితి సభ్యులు మంగళవారం వారి సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వం ద్వారా ఉపాధి కల్పనలో భాగంగా జిల్లా దివ్యాంగులకు ఔట్సోర్సింగ్ లేదా కాంట్రాక్టు బేసిక్ మీద ఉద్యోగ ఉపాధి కల్పించాలని విన్నవించారు దివ్యాంగులకు పెట్రోల్ బంక్ కేటాయించాలని వృద్ధాశ్రమం లాగా వికలాంగులకు ఒక హాస్టల్ ఏర్పాటు విన్నవించారు.. వినతిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించడంతో జిల్లా దివ్యాంగ సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాదాసు రాజేష్ ఉపాధ్యక్షులు యెల్ల హరిప్రసాద్ చిట్టీఆర్ మన్మోహన్ ప్రధాన కార్యదర్శి మంగళారపు రాజేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల నరేష్ గౌరవ అధ్యక్షులు గోగికారి రాము ముఖ్య సలహాదారులు కాసారపు పరుశరాములు ఎనగందుల రాజు సంకినేని బాలచందర్ పెరుమళ్ళ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన మాజీ డైరెక్టర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా నూతనంగా నియమితులైయిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరి రమేష్ మరియు మాజీ వార్డ్ మెంబర్ న్యాయవాది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు గుప్తా

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన కామారెడ్డిజిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు . ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అందుకు కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కైలాస్ శ్రీనివాసరావు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపిన తెలపడం జరిగింది . రానున్న రోజుల్లో పేద వైశ్యలను ఆదుకోవాలని. పార్టీ పదవుల్లో వైశ్యులకు సముచిత స్థానం ఇయ్యాలని. నామినేటెడ్ పోస్టుల్లో కూడా ఇవ్వాలని పార్టీకి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అంతేకాకుండా నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి అధ్యక్షుడికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు గుప్తా తెలియజేయడం జరిగింది.

## 1000 కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్‌కి నిధులు రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన కామారెడ్డిఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా



నీలగిరి వార్త
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా మాట్లాడుతూ పేద వైశ్యల సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడానికి 1000 కోట్లు ఆర్యవైశ్య కార్పొరేషన్ కి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆర్యవైశ్యులు కూడా కటిక పేద వాళ్ళు ఉన్నారని వాళ్లని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. వైశ్యుల వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయని కల్వ సుజాత కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్య సుదర్శన్ గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి ఎంసాని సుధాకర్ గుప్తా, వైశ్య కార్పొరేషన్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు పాత బాలకృష్ణ గుప్తా పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

## సి.ఎం.ఆర్. బియ్యం త్వరితగతిన సరఫరా చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
సి.ఎం.ఆర్. బియ్యం త్వరితగతిన సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున రాజంపేట లోని శంకధార రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైసెమిల్లు కు కేటాయించిన వరి ధాన్యం ను తొందరగా సి.ఎం.ఆర్. సరఫరా చేయాలని అన్నారు. రైస్ మిల్లులో వరి ధాన్యం బస్తాలను లెక్కించే విధంగా పేటాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

### పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి





కూసుమంచి, నీలగిరి వార్త సెప్టెంబర్24:
చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి కూసుమంచి మండలం హట్యాతండాలో పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 150 మీటర్ల క్రింద పెద్ద గండి పడిందని యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చామని, క్రింద ఉన్న యూటి వాల్ నీటిలో ఉండటం వల్ల డ్యామేజ్ కావడం, దీనిని అధికారులు గ్రహించలేని కారణంగా నీటి విడుదల చేస్తే యూటి కూలిపోవడం జరిగిందని అన్నారు. ఈ కారణాల వల్ల దిగువున ఉన్న రైతులకు సాగునీటి సరఫరా రెండు మూడు రోజులు ఆలస్యమైందని, యుద్ధ ప్రాతిపదికన గత 2 రోజుల నుంచి అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి మరమ్మతు పనులు చేశారని మంత్రి తెలిపారు. మంగళవారం ఉదయం 500 క్యూసెక్కుల నుంచి మొదలు పెట్టి పెంచుకుంటూ మధ్యాహ్నం 1500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నామని అన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పూర్తి స్థాయిలో 3200 క్యూసెక్కుల నీటి విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు పడ్డాయని, 2 పంటలకు సరిపడా సాగునీరు ప్రాజెక్టులలో ఉందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో 2 పంటలకు నీళ్లు విడుదల చేస్తుందన్నారు. వరదల వల్ల వచ్చిన ఉపద్రవంతో ఆశించిన దాని కంటే రెండు, మూడు రోజులు సాగునీరు అందించడం ఆలస్యమైందని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుంది

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.అంజయ్య

### కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి (సెప్టెంబర్ 24)
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ప్రోగ్రాం అధికారి అంజయ్య కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన రంగోలి ర్యాలీపెయింటింగ్ ఉపన్యాస పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుటలో నిజాయితీ క్రమశిక్షణ విధేయత లాంటివి అలవడేందుకు జాతీయ సేవా పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్ మహేందర్ అశోక్ రవీందర్ మహేందర్ రెడ్డి సంతోష్ దేవయ్య మంగమ్మ లత అరుణ జ్యోతి దీపిక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.ఈ.టి టీచర్ పై పోక్సో చట్టం కేసు నమోదు

### - ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
### చిన్నారి క్షేమంగానే ఉంది... పుకార్లు నమ్మవద్దు
### జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జీవదాన్ స్కూల్ నందు చదువుతున్న 6 సం. ల చిన్నారిపై అదేహో స్కూల్‌కి చెందిన పీఈటి టీచర్ తేదీ 21.9.2024 నాడున అసభ్యంగా ప్రవర్తించినాడని నిన్న తేదీ 23.9.2024 ఫిర్యాదు చేయగా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందుహోపోక్సో చట్టంహోభారతీయ న్యాయ సంహిత చట్టాల కింద పీఈటి పై రేప్ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడించారు. అదే విధముగా నేరస్తుడినిహో పై చట్టాల క్రింద కస్టడిలోకి తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యాజమాన్యం వారు ఏదైనా విషయాలు ఉద్దేశ పూర్వకముగా దాచిపెట్టిన నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే విచారించి వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడించారు.కేసు విచారణలో ఉన్న సమయంలో కొంత మంది విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థి సంఘాలు, స్థానికులు మరికొందరి తో కలిసి నేరస్తుడి పై, స్కూల్ యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని తెలుపుతూ నిరసనలు తెలుపుతున్న సమయములో కొందరు వ్యక్తులు జీవదాన్ స్కూల్ అద్దాలను, మిగితా ప్రాపర్టీ లను డ్యామేజ్ చేయడానికి ప్రయత్నం చేయగా కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డి తలకు, పోలీసు అధికారులకు గాయాలు కావడం జరిగినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.సంఘటన ప్రదేశములో ఉన్న పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ సింధు శర్మ విద్యార్థుల కుటుంబ సభ్యులతో, కమ్యూనిటి పెద్దలతో మాట్లాడి నేరస్తుడైన పీఈటి నాగరాజును అరెస్ట్ చేయడం జరిగినదని, శిక్ష పడే విధముగా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రస్తుతం పరిస్తితి అదుపులో ఉన్నది అని తెలిపారు. అందరూ శాంతియుతంగా ఉండాలని పోలీసు శాఖకు సహకరించాలని చిన్నారి బాధితురాలు ఆరోగ్యము గానే ఉందని ఎలాంటి అపోహలు నమ్మవద్దని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధముగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు, వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సింధు శర్మ హెచ్చరించారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుకి కృతజ్ఞతలు తెలిపిన పిఆర్వో కొండ శైలేంద్ర గుప్తా





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా అతనికి అవకాశం ఇచ్చిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తాకు, ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తకు, అడ్మిస్ట్రేటివ్ సెక్రటరీ ఎంసాని సుధాకర్ గుప్తాకు తన పట్ల ఎల్లప్పుడు సానుకూలంగా ఉండే ఎల్లారెడ్డి పట్టణ వైశ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపడం జరిగింది.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరును కొనసాగించాలి

### కామారెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకృష్ణను గుప్తా.



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకార కార్యక్రమం లో భాగంగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్చి సురవరం ప్రతాపరెడ్డి పెట్టాలన్న ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని ఆర్యవైశ్య మహాసభ అగ్రనేతలు జిల్లా మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా, అడ్మిట్ సెక్రటరీ ఎంసాని సుధాకర్ గుప్తా , వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా ,జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం కోశాధికారి చేన్న సతీష్ గుప్తా పాల్గొనడం.

# ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి

### ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ .నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.
రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత పద్ధతిలో ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు.ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చుని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు.
నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. మెదక్ -నిజామాబాద్ -అదిలాబాద్ -కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న , పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో లేవనెత్తిన రేషనలైజేషన్ పరిశీలించాలని, వారి అభ్యతరాల ను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్లు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.